


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




ఆ ముగ్గురే చంపినట్లు.. లేఖపై సంతకం చేయమన్నారు

- వివేకా కుమార్తె సునీత

7



# నేతన్నకు పాతికవేలు!



- చేనేత కుటుంబాలకు నేతన్న భరోసా ప్రకటించిన ముఖ్యమంత్రి
- నేత మగ్గాలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- ఈ పథకంతో ప్రభుత్వంపై ఏటా రూ.190 కోట్ల అదనపు భారం
- అమరావతిలో చేనేత మ్యూజియం ఏర్పాటు చేస్తాం..
- అధికారికంగా నేతన్నల సూరీడు ప్రగడ కోటయ్య జయంతి
- అన్నదాత అన్నం పెడితే... నేతన్న నాగరికత నేర్పాడు
- నేతన్నల సంక్షేమానికి మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయం
- సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్...
- టీడీపీకి అండగా బీసీలు... గత ప్రభుత్వ బెదిరింపులకు తలొగ్గలేదు
- 11వ జాతీయ చేనేత దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- మంగళగిరిలో వీవర్‌శాలను సందర్శించి, చేనేత కళాకారులతో ముఖాముఖి

- వివరాలు 2 లో..

## సాయంలోనే సంతృప్తి!



- సంపాదనలో కలగని ఆనందం సాయంలో దొరుకుతుంది
- నాడు పెట్టుబడులే అడిగాను... నేడు సాయమూ అడుగుతున్నా
- నాడు నిర్వహించిన జన్మభూమి సమాజం కోసం...
- నేటి నిర్వహిస్తోన్న పీ-4 పేదరిక నిర్మూలన కోసం..
- పారిశ్రామికవేత్తలతో సమావేశంలో సీఎం చంద్రబాబు పిలుపు
- మార్గదర్శులుగా నిలిచేందుకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలు

3



## చేనేతల ఆదాయం రెట్టింపే లక్ష్యం

- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టం
- చేనేతలకు ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకున్నాం
- మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్
- ఒక్క నియోజకవర్గంలోనే 200 అభివృద్ధి కార్యక్రమాలు
- ఇక్కడి పద్మశాలీ నాయకులకు రాష్ట్రస్థాయి గుర్తింపు ఇచ్చాం
- ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలి
- మంగళగిరిలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్న మంత్రి లోకేష్

4

## రప్పారప్పా అంటే.. పోలీసులు రఫ్ఫాడిస్తారు

- వైసీపీ మూకలకు మంత్రి లోకేష్ హెచ్చరిక
- ప్రజలు ఛీత్కరించినా తీరు మారలేదని ధ్వజం
- దళితులపై దమనకాండ మానుకోలేదని మండిపాటు

6

## దళితుడిపై దాష్టీకం

- కిడ్నాప్ చేసి చిత్రహింసలు
- తిరుపతిలో రెచ్చిపోయిన భూమన అనుచరులు
- సీరియస్‌గా తీసుకున్న పోలీసులు
- అదుపులో ఇద్దరు నిందితులు
- సూత్రధారులనూ వదలం: హోంమంత్రి అనిత
- ఆగడాలు సాగనివ్వం: మంత్రి అనగాని



6

# నేతన్నకు పాతికవేలు!

- చేనేత కుటుంబాలకు నేతన్న భరోసా ప్రకటించిన ముఖ్యమంత్రి
- నేత మగ్గాలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- ఈ పథకంతో ప్రభుత్వంపై ఏటా రూ.190 కోట్ల అదనపు భారం
- అమరావతిలో చేనేత మ్యూజియం ఏర్పాటు చేస్తాం..
- అధికారికంగా నేతన్నల సూరీడు ప్రగడ కోటయ్య జయంతి
- అన్నదాత అన్నం పెడితే... నేతన్న నాగరికత నేర్పాడు
- నేతన్నల సంక్షేమానికి మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయం
- సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్...
- టీడీపీకి అండగా బీసీలు... గత ప్రభుత్వ బెదిరింపులకు తలొగ్గలేదు
- 11వ జాతీయ చేనేత దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- మంగళగిరిలో వీవర్‌శాలను సందర్శించి, చేనేత కళాకారులతో ముఖాముఖి




మంగళగిరి (చైతన్య రథం): రాష్ట్రంలోని చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. నేతన్న భరోసాకింద ఏడాదికి ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రకటించారు. గురువారం గుంటూరు జిల్లా మంగళగిరిలో నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు... విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ సహకారంతో గతంలో ఏర్పాటైన వీవర్‌శాలను సందర్శించారు. అక్కడ చేనేత కళాకారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగించారు.

## ఈనెలనుంచే ఉచిత విద్యుత్ అమలు

చేనేతల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెల నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 'ఉచిత విద్యుత్ పథకం' ద్వారా రాష్ట్రంలో చేనేత మగ్గాలున్న 93 వేల కుటుంబాలకు, పవర్ లూమ్స్ ఉన్న 50 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. దీనికోసం ప్రభుత్వం ఏడాదికి రూ.190 కోట్లు వెచ్చిస్తుంది. నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ మొదలుపెట్టింది టీడీపీనే. 92,724 కుటుంబాలకు లబ్ధి కలుగుతోంది. సామాజిక పింఛన్లు రూ.4,000కు పెంచడం ద్వారా ఏడాదికి రూ.546 కోట్లు కేవలం వీవర్స్ పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## చేనేత వైభవానికి పుట్టిల్లు మన తెలుగునేల

చేనేత కళాకారులను చూస్తుంటే తనకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భారతీయ శక్తి, సంస్కృతి, సాంప్రదాయానికి శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత మన నేత కార్మికులదేనని ప్రసంశించారు. 'ఆరుగజాల చీర అగ్గిపెట్టెలో పెట్టగలిగేనైపుణ్యం మన చేనేత కళాకారుల సొంతం.అన్నదాత అన్నం పెడితే... నేతన్న మనకు నాగరికత నేర్పాడు. మంగళగిరి, ధర్మవరం, వేంకటగిరి, ఉప్పాడ,పెడన, చీరాల,పొందూరు, మదనపల్లి, నందవరం, కోడుమూరు, ఎమ్మిగనూరు ఒక్కో ప్రాంతానిది ఒక్కోప్రత్యేకత. ఆనాడు పొందూరు ఖద్దరును గాంధీజీ మెచ్చితే...పెడన కళంకారీ ప్రపంచాన్నే ఆకట్టుకుంది. బ్రిటీష్ వారు మన నేతన్నలు నేసిన ఉత్పత్తులను ఇంగ్లండ్ తీసుకు వెళ్లి అక్కడ విక్రయించేవారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఖద్దరు వస్త్రాలు ధరించడం, నూలు వడకటం దేశభక్తికి నిదర్శనం' అని సీఎం వివరించారు.

## జీఎస్టీని రీయింబర్స్ చేస్తాం

గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తనకు మొదట గుర్తొచ్చేది చేనేత కార్మికుల సంక్షేమమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో చేనేతరంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ఆప్కో ద్వారా చేసే ఉత్పత్తులను కొనుగోళ్లను నిలిపేశారు. 2019కి ముందు నూలు, రంగుపై ఇచ్చే సబ్సిడీని ఎత్తేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా చేనేత ఉత్పత్తులపై విధించే 5 శాతం జీఎస్టీని రీయింబర్స్ చేస్తాం. దీనికి ఏడాదికి రూ.15 కోట్లను ప్రభుత్వం భరిస్తుంది. రూ.5 కోట్లతో పొదుపు నిధి (థ్రిఫ్ట్ ఫండ్) ఏర్పాటు చేస్తున్నాం. 5,386 మంది చేనేత కళాకారులకు దీనితో ప్రయోజనం చేకూరుతుంది' అని ముఖ్యమంత్రి వివరించారు.

## అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం

ఎన్డీయే ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటుందని, రాష్ట్రంలోని మాస్టర్ వీవర్లు, కళాకారులు ఉత్పత్తుల్లో రూ.1,375 కోట్ల టర్నోవర్ సాధించారన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించారు. 'చేనేత పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాలనే తపన ఉన్న పారిశ్రామికవేత్త సుచిత్రా ఎల్లాను సలహాదారుగా పెట్టుకున్నాం. వన్ ప్రొడెక్ట్, వన్ డిస్ట్రిక్ట్ కింద రాష్ట్రానికి వచ్చిన 9 అవార్డుల్లో 4 చేనేత రంగానికే వచ్చాయి.ఓఎన్‌డీసీ ద్వారా ఉత్పత్తుల మార్కెట్ విస్తరిస్తున్నాం.ఇప్పటికే 2వేల చేనేత ఉత్పత్తులు ఓఎన్‌డీసీలో నమోదయ్యాయి. చేనేతకు చేయూతను ఇచ్చేందుకు నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ కింద 5 చోట్ల కొత్త హ్యాండ్లూమ్ క్లస్టర్లను ప్రారంభిస్తున్నాం. మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ, శ్రీకాళహస్తి, రాజాంలో రూ.74 కోట్లతో ఈ క్లస్టర్ల ఏర్పాటు జరుగుతోంది. వీటి ద్వారా 11,374 మంది చేనేత మహిళలకు లబ్ధి కలుగుతుంది' అని ముఖ్యమంత్రి వివరించారు.

## అధికారికంగా ప్రగడ కోటయ్య జయంతి

చేనేత వర్గాల ప్రయోజనం కోసం సత్యాగ్రహం చేసిన చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య జయంతిని ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిపై ఎన్నారై ఆస్పత్రి సమీపంలో ఏర్పాటు చేసిన చేనేత సర్కిల్లో ప్రగడ కోటయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

## చేనేత కార్మికులు...
## టీడీపీకి అవినాభావ సంబంధం

టీడీపీకి, చేనేత కార్మికులకు మధ్య అవినాభావ సంబంధం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదినే నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సగం ధరకే చీర, ధోవతి ప్రవేశపెట్టి నేతన్నకు ఉపాధి కల్పించారని చంద్రబాబు గుర్తు చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది ఆధారపడి జీవిస్తున్న రంగం చేనేత రంగం. దాదాపు 1,22,644కుటుంబాలు ఈ రంగంలో ఉన్నాయి. అధికారంలో ఉంటే మేలు చేశాను... ప్రతిపక్షంలో ఉంటే మీ తరపున పోరాటాలు చేశాం. 2014-2019 మధ్య రూ.110 కోట్లతో చేనేత కళాకారుల రుణాలు మాఫీ చేశాం. 55,500 మంది కార్మికులకు రూ.2 లక్షల చొప్పున రూ.27 కోట్ల రుణాలిచ్చాం. 90,765కుటుంబాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చాం. మరమగ్గాల కొనుగోలుకు 50 శాతం రాయితీ ఇచ్చి రూ.80 కోట్లు ఖర్చు చేశాం' అని ముఖ్యమంత్రి వివరించారు.

## లోకేష్ చరిత్ర సృష్టించారు

పార్టీ ఆవిర్భావం నుంచి మంగళగిరిలో టీడీపీ ఒకసారి మాత్రమే గెలిచిందని, అందుకే ఆలోచించి పోటీ చేసే నియోజకవర్గం ఎంపిక చేసుకోవాలని గతంలో తాను లోకేష్‌కు సూచించానని సీఎం చంద్రబాబు అన్నారు. అయినా లోకేష్ మంగళగిరిలోనే పోటీచేసి మొదటిసారి 5వేల ఓట్ల తేడాతో ఓడిన చోటే మళ్లీ 91 వేల మెజారిటీతో గెలిచారని అన్నారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో 873 మంది నేతన్నల కోసం అత్యాధునిక రాట్నాలు ఇచ్చారు.వీవర్‌శాల ఏర్పాటుచేసి 20మగ్గాలు పెట్టారు. 3వేల కుటుంబాలకు బట్టలు పెట్టి పట్టాలు అందించారంటే అదీ పేదల పట్ల, చేనేతల పట్ల లోకేష్ చిత్తశుద్ధికి నిదర్శనం. పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్‌గా నందం అబద్దయ్య, డైరెక్టర్‌గా కందుల నాగార్జున, టీటీడీ బోర్డ్ మెంబర్‌గా తమ్మిశెట్టి జానకిదేవి, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్‌గా జనసేన నుంచి చిల్లపల్లి శ్రీనివాస్‌ను నియమించాం' అని అన్నారు.

## సెలూన్‌లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్

టీడీపీ ఆవిర్భావం నుంచి వెనుకబడిన వర్గాలు తోడుగా ఉన్నాయి. బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే... గత ప్రభుత్వం దాన్ని 24 శాతానికి తగ్గించింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే బిసిల కోసం ఆదారణ పథకాన్ని తెచ్చాం. 2014 తరువాత ఆదరణ 2 ద్వారా రూ.964 కోట్లు పనిముట్ల కోసం ఖర్చు పెట్టాం. త్వరలో ఆదరణ పథకం-3 తీసుకొస్తాం. బలహీన వర్గాలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ బాసటగా నిలుస్తుంది. బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు బడ్జెట్‌లో కేటాయించాం. దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మణుల వేతనాలు రూ.25వేలకు పెంచాం. సెలూన్‌లకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తాం. 40వేల నాయిబ్రాహ్మణ కుటుంబాలకు లబ్ధి కలుగుతుంది. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించాం. బార్లలోనూ 10 శాతం రిజర్వేషన్లు కేటాయించాం. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థికసాయం అందించాం. వడ్డెరల కోసం 10 శాతం క్వారీలు కేటాయిస్తాం. యాదవుల కోసం పాడి పరిశ్రమలో ప్రోత్సాహం అందిస్తాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో బీసీలకు 3 కిలోవాట్లకు రూ.98 వేలు సబ్సిడీ ఇస్తున్నాం. రాబోయే నాలుగేళ్లలో రూ.2 లక్షల కోట్లు బీసీలకు ఖర్చుచేస్తాం. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకూ పోరాడతాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## గత ప్రభుత్వ బెదిరింపులకు బీసీలు బెదరలేదు

వైసీపీ ప్రభుత్వం నాడు అడుగడుగునా బీసీలను అణగదొక్కిందని, అయినా ఆ ప్రభుత్వ బెదిరింపులకు బీసీలు ఏమాత్రం బెదరలేదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్యను, పల్నాడులో తోట చంద్రయ్యను కిరాతకంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ దుర్మార్గాలకు భయపడని బీసీల కోసం నా చివరి శ్వాస వరకు పనిచేస్తా. రాష్ట్ర టీడీపీ అధ్యక్ష పదవి, స్పీకర్ పదవి సహా పలు కీలకశాఖల మంత్రి పదవులను బీసీలకే ఇచ్చాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.



# సాయంలోనే సంతృప్తి!

- సంపాదనలో కలగని ఆనందం సాయంలో దొరుకుతుంది
- నాడు పెట్టుబడులే అడిగాను... నేడు సాయమూ అడుగుతున్నా
- నాడు నిర్వహించిన జన్మభూమి సమాజం కోసం...
- నేటి నిర్వహిస్తోన్న పీ-4 పేదరిక నిర్మూలన కోసం..
- పారిశ్రామికవేత్తలతో సమావేశంలో సీఎం చంద్రబాబు పిలుపు
- మార్గదర్శులుగా నిలిచేందుకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలు



పీ-4పై విజయవాడలో వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమావేశం.

అమరావతి (చైతన్య రథం): సంపాదనతో కలగని సంతృప్తి సాయం చేస్తే కలుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పారిశ్రామికవేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా గతంలో కోరేవాడినని.. ఇప్పుడు పెట్టుబడులతో పాటు.. పేదలకు సాయం చేయాలని అడుగుతున్నానన్నారు. విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్లో గురువారం నిర్వహించిన పీ-4 కార్యక్రమానికి వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4లో పారిశ్రామికవేత్తలు మార్గదర్శులు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "పీ-4 గురించి తలుచుకున్న ప్రతిసారీ కొత్త ఉత్సాహం వస్తుంది. ప్రజల భాగస్వామ్యంతోనే ఏ కార్యక్రమాన్నైనా విజయవంతం చేయగలం. నాది సుదీర్ఘ రాజకీయ జీవితం. జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపించాం. ఉమ్మడి రాష్ట్రంలో, విభజన ఆంధ్రప్రదేశ్‌లో, జాతీయస్థాయి రాజకీయాల్లో చాలా క్రియాశీలంగా పని చేశాం. ఎన్నో సంస్కరణలు తెచ్చాను. కానీ ఎప్పుడూ కలగని తృప్తి.. పీ-4తో కలుగుతోంది. సంస్కరణల వల్ల సమాజంలో చాలా మార్పు వచ్చింది. ఒకప్పుడు వందల కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెడితే చాలు.. అవి అతి పెద్ద ప్రాజెక్టులుగా ఉండేవి. కానీ ఇప్పుడు లక్షల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు వస్తున్నాయి. ఆర్థిక సంస్కరణలవల్లే ఇది సాధ్యమైంది. 1995లో టెక్నాలజీలో వచ్చిన సంస్కరణల ద్వారా ఫలాలను అందిపుచ్చుకున్నాం. ఆర్థిక సంస్కరణలను కొందరు అందిపుచ్చుకున్నారు. కొందరు వెనుకబడ్డారు. సంస్కరణలను అందిపుచ్చుకున్న వారు ఉన్నత స్థానానికి చేరారు. అంబేద్కర్, ఎన్టీఆర్, అబ్దుల్ కలాం, మోదీవంటివారు సామాన్య కుటుంబాల్లోనే పుట్టారు. నాతో సహా ఈ సమావేశంలో ఉన్న చాలామంది సాధారణ మధ్యతరగతి కుటుంబాల నుంచే వచ్చారు. నాడు సమాజంనుంచి ఎంతో సహకారాన్ని అందుకున్నాం. ఉన్నతస్థితికి చేరాం. ఇప్పుడు అసమానతలు లేని సమాజం కోసం భాగస్వాములు కావాల్సిన అవసరం ఉంది. ఉన్నతస్థానంలో ఉన్నవారు చేసేది చిన్న సాయమే కావచ్చు. పేదరికంలో ఉన్నవారికి ఆ సాయమే అతి పెద్ద ఆలంబనగా ఉంటుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## ప్రభుత్వానిది సంక్షేమం.. పారిశ్రామికవేత్తలది సాయం..

"మాటలు చెప్పడం కాదు. చేతల్లో చేసి చూపించాలనే ఉద్దేశంతో నేను కూడా 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. మార్గదర్శిగా నిలిచాను. బంగారు కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు నా సహచర మార్గదర్శకులతో పోటీ పడతా. ఇప్పటి వరకు 10,81,281మంది కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. అనేక సంస్కరణలు వచ్చినా.. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినా.. ఇంకా పేదరికం ఉంటూనే ఉంది. పేదరిక నిర్మూలన చేపట్టాలనే ఆలోచననుంచే పీ-4 పుట్టింది. ఎంత సంపాదించినా ఇక్కడే వదిలిపెట్టి వెళ్లాలి. అందుకే గివ్ బ్యాక్ పాలసీని అమలు చేయగలిగితే... సమాజానికి మరింత మంచి చేసిన వాళ్లవుతారు. పేదరికంలో ఉన్నవాళ్లకి చేయూతనివ్వాలి. వాళ్లకు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి. సరైన సమయంలో గైడ్ చేయగలిగితే.. పేదరికంలో ఉన్నవాళ్లు కూడా మంచిస్థాయికి వెళ్లడానికి అవకాశం కల్పించినవారవుతారు. ప్రాధాన్యత క్రమంలో బంగారు కుటుంబాలకున్న అవసరాలపై సర్వే చేయించాం. ప్రభుత్వం వైపునుంచి చాలా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పింఛన్ ఇస్తున్నాం. తల్లికి వందనం ఇచ్చాం. దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక సాయం చేస్తున్నాం. అలాగే ఆగస్టు 15నుంచి స్త్రీశక్తి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందివ్వనున్నాం. ప్రభుత్వపరంగా మేం చేయాల్సిందంతా చేస్తున్నాం. ఉన్నతస్థితిలో ఉన్నవారు కూడా బాధ్యత తీసుకుంటే దత్తత కుటుంబాల్లో స్కిల్స్ పెంపొందించడం ద్వారా వారి ఆదాయాన్ని రెట్టింపు చేయవచ్చు. బంగారు కుటుంబాలను కూడా మీ కుటుంబాలుగా భావించి సాయం చేయండి" అని చంద్రబాబు కోరారు.

## పీ-4లో కో-స్పాన్సర్ విధానాన్ని తెస్తున్నాం...

"సమాజంలో మనతో ఉన్నవాళ్లు.. పేదరికంతో ఇబ్బందులు పడుతూ ఉండడం మంచిది కాదు. అవనిగడ్డలో ఓ పారిశుద్ధ్య కార్మికురాలు కూడా మార్గదర్శిగా ఉండేందుకు ముందుకు వచ్చి.. ఓ పేద వృద్ధురాలిని ఆదుకునేందుకు సిద్ధమైంది. నేను ఎవర్నీ బలవంతం పెట్టడం లేదు. బాధ్యతగా చూడాలనే చెబుతున్నాను. సాయం చేయడంలో రకరకాలుంటాయి. ఇటీవల కాలంలో కొందరు టీచర్లు ముందుకు వచ్చారు. చదువు చెప్పడం ద్వారా పేదల ఎదుగుదలకు తోడ్పడతామని చెబుతున్నారు. ఇలాంటి వారిని దృష్టిలో పెట్టుకుని కో-స్పాన్సర్స్ విధానాన్ని తెస్తున్నాం. ఆర్థిక సాయం చేసేవారు చేస్తారు.. అలాగే విజ్ఞానాన్ని అందించే వారు కూడా ఆ దిశగా కృషి చేస్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు విజన్ -2020 రూపకల్పన చేశాను. నన్ను విమర్శించారు. కానీ ఇప్పుడు ఆ విజన్ నిజమైంది. లక్ష్యంతో పని చేస్తే ఏదైనా సాధ్యం. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా తెలుగువారిని ప్రపంచంలో అగ్రభాగాన నిలబెట్టే ఆలోచనలు చేస్తున్నాం. దేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ముందుకు తీసుకెళ్తున్నారు. త్వరలోనే భారత్ ప్రపచంలో మూడో పెద్ద ఎకానమీగా ఎదగబోతోంది. భవిష్యత్తులో భారత దేశం ఎకానమీలో నెంబర్-1 స్థానంలో ఉంటుంది. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలనే ఉద్దేశంతో సంస్కరణలు అమలు చేస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

## పెద్దఎత్తున స్పందించిన పారిశ్రామికవేత్తలు...

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పారిశ్రామికవేత్తలు.. అలాగే స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చంద్రబాబు పిలుపుతో పీ-4లో భాగస్వాములు కావడానికి ముందుకొచ్చారు. అలాగే ఆన్‌లైన్ సమావేశంలో పాల్గొన్న ఇంకొందరు ఎన్నారైలు కూడా మార్గదర్శకరులుగా ఉంటామని సీఎంకు హామీనిచ్చారు. ప్రకాశం జిల్లాకు చెందిన మోహన్‌రెడ్డి అనే పారిశ్రామికవేత్త ఓ మండలంలో 729 కుటుంబాలను దత్తత తీసుకునేందుకు వచ్చారు. సౌదీనుంచి వచ్చిన రాధాకృష్ణ, మహ్మద్ అరిఫ్, సుచరిత వంటివారు 10 కుటుంబాలను దత్తత తీసుకుంటామని చెప్పారు. అలాగే వరప్రసాద్ అనే పారిశ్రామికవేత్త కూడా తనతోపాటు.. ఇంకొందరు గ్రూపుగా ఏర్పడి.. బొమ్మనహాళ్ మండలాన్ని దత్తత తీసుకున్నామని.. దీనికి సంబంధించిన ఓ రిపోర్ట్ తయారు చేసి ఇస్తామని చెప్పారు. కూరపాటి అనే ఎన్నారై 160 స్కూళ్లను దత్తత తీసుకుంటామని.. గొర్రెపాటి చందు అనే వ్యక్తి 10 కుటుంబాలు తీసుకోవడంతో పాటు.. తమ మిత్రులతో కలిసి.. మరో 100 కుటుంబాలను దత్తత తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంగళూరి భాను అనే ఎన్నారై 20 కుటుంబాల్లోని పిల్లలకు చదవు చెప్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. యూఎస్‌కు చెందిన విశ్వప్రసాద్ 10 కుటుంబాలు.. సింగపూర్‌కు చెందిన రాంబాబు అనే వ్యక్తి 2 కుటుంబాలను దత్తత తీసుకునేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, పీ-4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ఎన్నార్టీ ఛైర్మన్ వేమూరి రవి, ప్రణాళిక శాఖకు చెందిన ఉన్నతస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఏపీఎల్ జోష్‌లో రాష్ట్రం

**- మంత్రి లోకేష్**

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) క్రికెట్ కోసం మొత్తం అంధ్రప్రదేశ్ సిద్ధమవు



తోందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. వైజాగ్‌లోని అందమైన బీచ్‌ల నుండి ప్రశాంతమైన తుంగభద్ర ఒడ్డు వరకు, ఘనమైన రాయలసీమ వరకు ఏపీ మొత్తం ఈ ఉత్తేజం కనిపిస్తోందన్నారు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ త్వరలో ప్రారంభం కానుంది.. మీరు సిద్ధంగా ఉన్నారా అంటూ ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

# చేనేత రంగానికి ఊతం

**- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

అమరావతి(చైతన్యరథం): చేనేత... మన దేశ సంస్కృతికి, స్వాతంత్ర్య ఉద్యమ భావనలకు, మన కళాకారుల సృజనాత్మకతకు ఆలంబనగా నిలి చిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. మన దేశంలో ఆర్థిక కార్యకలా పాలు నిర్వహించే అసంఘటిత రంగాలలో చేనేత ఒకటి అన్నారు. ఈ రంగానికి కూటమి ప్రభుత్వం అన్నివిధాలుగా ఊతమిస్తుంది. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమా వేశంలో చేనేత రంగానికి లబ్ధి చేకూరేలా పలు నిర్ణయాలు తీసుకున్నాము. నేత మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు వరకూ ఉచిత విద్యుత్తు అందిస్తాం. సొసైటీల నుంచి ఆప్కో కొనుగోలు చేసే వస్త్రాలపై 5 శాతం జీఎస్టీని ప్రభుత్వమే భరిస్తుంది. చేనేతలకు త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం. చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది. చేనేత వస్త్రాలు వినియోగం పెంచే దిశగా ప్రచార కార్యక్రమాలు పెంపొందిస్తాం. యువత వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరిస్తే ఆ రంగంపై ఆధారపడ్డవారికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పవన్ అన్నారు.



# చేనేతల ఆదాయం రెట్టింపే లక్ష్యం

- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టం
- చేనేతలకు ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకున్నాం
- మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్
- ఒక్క నియోజకవర్గంలోనే 200 అభివృద్ధి కార్యక్రమాలు
- ఇక్కడి పద్మశాలీ నాయకులకు రాష్ట్రస్థాయి గుర్తింపు ఇచ్చాం
- ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలి
- మంగళగిరిలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్న మంత్రి లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఆటోనగర్‌లోని వీవర్ శాల వద్ద గురువారం నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా వీవర్ శాలలో ఏర్పాటుచేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, వీవర్ శాలలోని మగ్గాలు, చేనేత వస్త్రాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో 'జై చేనేత' అంటూ మంత్రి లోకేష్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అందరూ చేనేతలను కార్మికులని అంటారు. కానీ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూశాను. దారానికి రంగు దగ్గర నుంచి మగ్గాలపై చీర నేసే వరకు అహర్నిశలు శ్రమిస్తారు. అద్భుతమైన డిజైన్స్ రూపొందిస్తారు. అందుకే నేతన్నలందరినీ నేను చేనేత కళాకారులని ఈ సందర్భంగా పేర్కొంటున్నాను. 2019లో 21 రోజుల ముందు టీడీపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. కానీ మంగళగిరి పట్టణం నాకు ఆనాడు 7వేల మెజార్టీ ఇచ్చింది.

ఆనాడే నిర్ణయించుకున్నాను.. చేనేత సోదరులు నా సొంత కుటుంబ సభ్యులని. ఓడిపోయిన మొదటి రోజు బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసిని పెంచాయి. ఐదేళ్లు ఇక్కడే పనిచేసి ప్రజలకు దగ్గర కావాలని నిర్ణయించుకున్నానని మంత్రి లోకేష్ తెలిపారు.

## ప్రతిపక్షంలో 26 సంక్షేమ కార్యక్రమాలు

ప్రతిపక్షంలో ఉంటూ మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో పద్మశాలీ సోదరులకు రెండు కులవృత్తులు ఉంటాయి. ఒకటి చేనేత, రెండోది స్వర్ణకార వృత్తి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేనేత సోదరులను ప్రోత్సహించేందుకు 873 రాట్నాలు ఆనాడు ఉచితంగా అందించాం. కరోనా సమయంలో చేనేతలకు కావాల్సిన మందులు, ఆక్సిజన్ సిలిండర్లు అందించాం. చేనేతల ఇబ్బందులు స్వయంగా చూసి వీవర్ శాల ఏర్పాటుచేశాం. ఈ రోజు డిజైన్‌ల దగ్గర నుంచి ఆధునిక మగ్గాలు, టాటా తనేరా సంస్థతో ఒప్పందం, మార్కెట్ లింకేజీ చేసి చేనేత సోదరులకు ఆదాయం 30 శాతం పెంచాం. కానీ అంతగా ఆనందం కలగటం లేదు. చేనేతల ఆదాయం రెట్టింపు చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. అధి సాధించనరోజే నిజమైన ఆనందం. స్వర్ణకారుల కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లక్ష్మీ నరసింహ స్వర్ణకారుల సంక్షేమం సంఘం ఏర్పాటుచేశాం. వారికి ఆరోగ్య బీమా, మెరుగైన పనిముట్లు, ఆర్థికసాయం అందజేశామని మంత్రి లోకేష్ వివరించారు.

## మంగళగిరిని మా గుండెల్లో పెట్టుకున్నాం

యువగళం పాదయాత్రలో ప్రొద్దుటూరు, ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడలో నేను చేనేతలను నేరుగా కలుసుకున్నా. వారు పడుతున్న ఇబ్బందులు చూశా. చేనేత సోదరులను దత్తత తీసుకుంటున్నానని ఆనాడు చెప్పా. కొంతమంది ఎగతాళి చేశారు. కానీ నా ఆలోచన ఒక్కటే. చేనేత రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించాలి, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో నేను దత్తత తీసుకుంటానని ఆనాడు చెప్పా. ప్రభుత్వ పథకాలతో పాటు డిజైన్లు, మోడరన్ కలర్స్, స్కిల్లింగ్, మార్కెట్ లింకేజీ, ప్రమోషన్.. ఇవన్నీ చాలా అవసరం. అందుకే నేను మంగళగిరి చేనేత కళాకారుల వస్త్రాలను పెద్దఎత్తున ప్రమోట్ చేస్తున్నాం. కుటుంబపరంగా మేం పెళ్లికి వెళితే అక్కడ మేం ఇచ్చే చీర కూడా మంగళగిరి చేనేత చీరనే. నేను ప్రధాని, ఇతర రాష్ట్ర, జాతీయ నేతలను కలిసినప్పుడు ఇచ్చేది మంగళగిరి చేనేత శాలువానే. బ్రాహ్మణి మంగళగిరి చేనేత చీర కట్టిన తర్వాత చాలా వైరల్ అయింది. ఒకే ఒక్క షాపులో, అదే రంగు చీర 98 మంది కొనుగోలు చేశారు. మంగళగిరిని మా గుండెల్లో పెట్టుకున్నామని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

## సీఎం సహకారంతో..

నేను యువగళంలో చేనేత సోదరులకు కొన్ని హామీలు ఇచ్చా. ఇంట్లో మగ్గాలు ఉంటే 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇస్తామని చెప్పా. మరమగ్గాలు ఉంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చా. కేంద్రం ఒప్పుకోకపోతే చేనేత వస్త్రాలపై జీఎస్టీ రిబేట్ ఇస్తామని చెప్పా. త్రిఫ్ట్ ఫండ్ తిరిగి ఏర్పాటుచేస్తామని చెప్పా. చేనేత భరోసా కింద ప్రతి చేనేతకు ఏడాదికి రూ.25వేలు ఆర్థిక సాయం అందిస్తామని ఆనాడు హామీ ఇచ్చాను. స్వర్ణకారులకు ఎప్పుడూ లేనివిధంగా కార్పోరేషన్ ఏర్పాటుచేస్తామని చెప్పాం. సీఎం చంద్రబాబు సహకారంతో ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకున్నామని చేనేత సోదరులకు తెలియజేస్తున్నానని మంత్రి లోకేష్ అన్నారు.

## మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్

2019 ఎన్నికల్లో 5300 ఓట్ల తేడాతో ఓడిపోయానని, 2024 ఎన్నికల్లో 53వేల ఓట్లతో గెలిపించాలని ఆనాడు నేను కోరా. 91,413 ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించారు. నాకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని చెప్పా. అవసరమైతే చంద్రబాబు, పవనన్నతో పోరాడి నియోజకవర్గానికి కావాల్సిన నిధులు తీసుకువస్తానని ఆనాడు హామీ ఇచ్చా. అందుకే ఇప్పుడు మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. రాష్ట్రం మొత్తం డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుండగా మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. కేంద్రంలో ప్రధాని ప్రధాని మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, మంగళగిరి గల్లీల్లో మీ లోకేష్. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు అందజేశాం. మంగళగిరి దయ వల్ల రాష్ట్రం మొత్తానికి ఒక జోవో వచ్చింది. మొదటి విడతలో వెయ్యి కోట్ల విలువైన భూమిని 3వేల కుటుంబాలకు గౌరవంగా బట్టలు, పసుపు, కుంకుమ పెట్టి పట్టాలు అందించాం. లబ్ధిదారుల నుంచి ఒక్క గ్లాస్ నీరు కూడా తాగలేదు. వారికి రూపాయి కూడా ఖర్చుకాకుండానే శాశ్వత పట్టాలు అందించామని మంత్రి లోకేష్ తెలిపారు.

## 200 అభివృద్ధి కార్యక్రమాలు

మంగళగిరి నియోజకరవర్గంలో సీఎం చంద్రబాబు సహకారంతో 31 కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నాం. పీఎం సూర్యఘర్ కింద ఇప్పటికే వెయ్యి కనెక్షన్లు ఏర్పాటుచేశాం. 20 వేల లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుని చంద్రబాబుకి కానుకగా అందిస్తాం. మోడల్ లైబ్రరీ పనులు జరుగుతున్నాయి. మంగళగిరి-తెనాలి రోడ్డు నిర్మించాం. నాలుగు లేన్ల రోడ్ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తాం. మంగళగిరి పట్టణంలో మహాప్రస్థానం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి.

నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 100 శ్మశానాలు అభివృద్ధి చేస్తున్నాం. విద్యాశాఖ మంత్రిగా నిడమర్రు ప్రభుత్వ పాఠశాలను లీప్ స్కూల్‌గా అభివృద్ధి చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా తీర్చిదిద్దుతున్నాం. 46 పార్కులు, స్మార్ట్ బస్ షెల్టర్స్, తాడేపల్లి వంతెన, వంద పడకల ఆసుపత్రి, తాడేపల్లి ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్, మోడల్ ఫిష్ మార్కెట్, మోడల్ రైతు బజార్, భూగర్భ డ్రైనేజ్, వాటర్, పవర్, గ్యాస్ ప్రాజెక్ట్, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, నిడమర్రు రైల్వేగేట్ దగ్గర బ్రిడ్జ్, ఎయిమ్స్, మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి చేస్తున్నాం. దేవాలయం వద్ద ఉచితంగా రెండు ఈవీ బస్సులను నడిపిస్తున్నాం. ఇలా 200 అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క మంగళగిరి నియోజకవర్గంలో మీ ఆశీస్సులతో చేపట్టాం. ఇవన్నీ మేం చేయగలుగుతున్నాం అంటే మంగళగిరి ప్రజలు నాపైన, మా కుటుంబంపైన చూపించిన ప్రేమే కారణమని మంత్రి లోకేష్ అన్నారు.

## పద్మశాలీ నాయకులకు రాష్ట్రస్థాయి గుర్తింపు

మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న మా పద్మశాలీ నాయకులకు రాష్ట్రస్థాయి గుర్తింపు తెచ్చాం. నందం అబద్దయ్యని పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ గా, తమ్మిశెట్టి జానకమ్మని టీటీడీ బోర్డు మెంబర్‌గా, చిల్లపల్లి శ్రీనివాసరావని ఏపీఎస్ఎమ్ఐడీసీ ఛైర్మన్‌గా నియమించాం. కందుల నాగార్జునను పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించాం. పద్మశాలీలపై ఎన్డీయే ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని మంత్రి లోకేష్ తెలిపారు.

## అధికారికంగా ప్రగడ కోటయ్య జయంతి

చేనేత సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడింది ప్రగడ కోటయ్య. పద్మశాలీల గుండెల్లో ప్రగడ కోటయ్య దేవుడిలాంటి వ్యక్తి. మా చేనేత కుటుంబం తరపున ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబుని కోరుతున్నా. అంతేకాకుండా టిడ్కో హౌసింగ్‌లో 6 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న పార్క్‌కు ప్రగడ కోటయ్య పేరు పెట్టాలని నిర్ణయించాం. ఆ పార్క్‌లో ప్రగడ కోటయ్య విగ్రహాన్ని కూడా ఏర్పాటుచేస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు. అనంతరం మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శ్రీకాకుళం నుంచి మొదలుకుని పొందూరు ఖద్దరు, ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి వంటి ప్రాంతాల నుంచి పట్టు, నూలు దారాలతో తయారుచేసిన ఏపీ చిత్రపటాన్ని సీఎం చంద్రబాబుకి అందజేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత, హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్స్ గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.







చైతన్యరథం













జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మంగళగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. అక్కడ చేనేత ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఉత్పత్తులను పరిశీలించి చేనేత వర్గాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు.















## భారతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక చేనేత

**- మంత్రి లోకేష్ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు**



అమరావతి (చైతన్యరథం): భారతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక చేనేత అని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభివర్ణించారు. మన నేత సోదరులు నేసిన వస్త్రాలు ప్రపంచవ్యాప్తంగా పేరుగడించాయన్నారు. వ్యవసాయం తర్వాత వేలాది మందికి ఈ రంగం ఉపాధి కల్పిస్తోంది. అలాంటి రంగానికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రతి చేనేత కార్మికుడి కుటుంబానికి నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనుంది. చేనేత వస్త్రాలపై జీఎస్టీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది. దీంతో పాటు త్రిఫ్ట్ ఫండ్ కింద ఏడాదికి రూ.5 కోట్లు విడుదల చేయనుంది. నేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ వెన్నంటి నిలుస్తోందంటూ చేనేత కళాకారులందరికీ జాతీయ చేనేత దినోత్సవంగా సందర్భంగా మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## రప్పారప్పా అంటే.. పోలీసులు రఫ్ఫాడిస్తారు

- వైసీపీ మూకలకు మంత్రి లోకేష్ హెచ్చరిక
- ప్రజలు ఛీత్కరించినా తీరు మారలేదని ధ్వజం
- దళితులపై దమనకాండ మానుకోలేదని మండిపాటు

అమరావతి (చైతన్యరథం): తిరుపతిలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుచరులు రెచ్చిపోతుండటంపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. ప్రజలు ఛీత్కరించినా వైకాపా నేతల బుద్ధిమారడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు డాక్టర్ సుధాకర్ దగ్గర నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం డెడ్‌బాడీ డోర్ డెలివరీ వరకు దళితులపై దమనకాండ జరిపిన ఆ నేతలు.. ఇప్పుడూ అదే పంథా కొనసాగిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. తిరుపతిలో వైసీపీ నేతలు ఓ దళిత యువకుడిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి దాడులకు ఏపీలో చోటు లేదన్నారు. రప్పా రప్పా అంటే ఏపీ పోలీసులు రఫ్ఫాడిస్తారని హెచ్చరిస్తూ 'ఎక్స్'లో యువకుడిపై వైసీపీ నేతలు విచక్షణ రహితంగా దాడి చేస్తున్న వీడియోను పోస్టు చేశారు.

# మహిళా సంస్థలతోనే సమాజాభివృద్ధి

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



విశాఖపట్నం (చైతన్యరథం): సమాజాభివృద్ధికి మౌలిక స్తంభంగా నిలుస్తున్న మహిళా సంస్థలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. విశాఖపట్నంలోని ఆనందపురం మండలం గంభీరంలోని హోటల్ చందనలో గురువారం ఏర్పాటు చేసిన విశాఖ మహిళ కో ఆపరేటివ్ సొసైటీ రజతోత్సవ సభకు మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రికి విశాఖ మహిళా కో ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ యలమంచిలి ప్రసూనాంబ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ సామాజిక న్యాయం, ఆర్థిక స్వావలంబన, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి మహిళా సంస్థలు దోహదం చేస్తాయన్నారు.

మహిళల సాధికారతే నేటి వ్యవస్థను బలంగా మార్చగల శక్తి అని, మహిళల అభివృద్ధి లేకుండా దేశాభివృద్ధి సాధ్యం కాదన్నారు. 25 ఏళ్ల క్రితం కేవలం 10 మంది మహిళా ఉద్యోగులతో ప్రారంభమైన మహిళా కో ఆపరేటివ్ సొసైటీ 10 బ్రాంచీలు, రూ.100 కోట్ల వ్యాపార టర్నోవర్ సాధించడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఆర్థిక విషయాల్లో మహిళలు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. చిన్న వ్యాపారులు స్వయం సమృద్ధి సాధించేలా ముద్ర రుణాలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తుందన్నారు. చిన్న వ్యాపారులను ఆర్థికంగా నిలబెట్టడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.

మహిళల కోసం అన్న ఎన్టీఆర్ అనేక చట్టాలు, పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. ఆస్తిలో మహిళలకు సగం వాటా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు.. ఎన్టీఆర్ ఆలోచన నుంచి పుట్టినవేనన్నారు. 1995 సంవత్సరంలో ఒక చట్టం తీసుకురావడం వల్ల అనేక కో ఆపరేటివ్ బ్యాంకులు పోటీలో నిలదొక్కుకున్నాయని చెప్పారు. మహిళల నిజాయతీ, నిబద్ధతల కారణంగానే డ్వాక్రా విజయవంతం అయ్యిందని తెలిపారు. పాతికేళ్ల నుంచి మహిళల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న విశాఖ మహిళా కో ఆపరేటివ్ సొసైటీ యాజమాన్యానికి, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళల శక్తిని వెలికి తీసే ప్రయత్నాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు.

# దళితుడిపై దాష్టీకం

- కిడ్నాప్ చేసి చిత్రహింసలు
- తిరుపతిలో రెచ్చిపోయిన భూమన అనుచరులు
- సీరియస్‌గా తీసుకున్న పోలీసులు
- అదుపులో ఇద్దరు నిందితులు
- సూత్రధారులనూ వదలం: హోంమంత్రి అనిత
- ఆగడాలు సాగనివ్వం: మంత్రి అనగాని



అమరావతి (చైతన్యరథం): వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు భూమన అభినయ్ రెడ్డి అనుచరుల అరాచకాలు తిరుపతిలో యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. వారి ఆగడాలకు అంతులేకుండా ఉంది. సెటిల్‌మెంట్లతో ప్రజలను భయపెడుతూ..మాట వినని వారిపై దాడులకు దిగుతున్నారు. కార్ డెకార్స్‌కు సంబంధించిన దుకాణం తనకు ఇవ్వాలంటూ భూమన ప్రధాన అనుచరుడు చైతన్య యాదవ్.. ఓ వ్యక్తిపై దాడికి దిగిన ఘటన మరువక ముందే మరో దారుణం వెలుగులోకి వచ్చింది.

బైక్ అద్దెకు తీసుకుని డబ్బులు ఇవ్వలేదంటూ ఒక దళిత యువకుడిపై తిరుపతి వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జి అనిల్ రెడ్డి దౌర్జన్యానికి దిగారు. పవన్ కుమార్ అనే గిరిజన యువకుడిని కిడ్నాప్ చేసి బంధించి తీవ్రంగా హింసించారు. అతడిని చితకబాదుతుండగా అనిల్ రెడ్డి స్నేహితులు వీడియో తీశారు. దుడ్డుకర్రలు, పోలీసులు వాడే ఫైబర్ లాఠీలతో కొడుతూ చిత్రహింసలకు గురిచేసిన వీడియో వైరల్‌గా మారింది. ఒకరు కొడుతుంటే మిగిలిన వారు చుట్టూ ఉండి రక్తం రాకుండా మరింతగా కొట్టాలంటూ ప్రోత్సహించారు. బూతులు తిడుతూ తీవ్రంగా హింసించారు. అన్నా కొట్టొద్దంటూ వేడుకున్నా రాక్షస మూక కనికరించలేదు.

దళిత యువకుడిపై భూమన అనుచరుల దాడి ఘటనను పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకుంది. ఈ ఘటనపై లోతైన విచారణకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రంగంలోకి దిగిన పోలీసులు.. కరుణాకర్ రెడ్డి తనయుడు అభినయ్ రెడ్డి ప్రోద్బలంతోనే ఈ దాడి జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు. బాధితుడు పవన్ తండ్రి నీలం జయరాజు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు పూర్తిగా ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

దళితుడిపై దాడి చేసిన అనిల్ రెడ్డితో పాటు దాడిలో అభినయ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఇతరుల పాత్రపైనా కూడా అధికారులు విచారణ చేస్తున్నారు. దర్యాప్తును పర్యవేక్షిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు ఘటనలో కారకులైన అందరిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### పోలీసుల అదుపులో నిందితులు

గిరిజన యువకుడు పవన్‌పై దాడి చేసిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అనుచరులను అదుపులోకి తీసుకున్నట్టు తిరుపతి ఈస్ట్ డీఎస్పీ భక్తవత్సలం తెలిపారు.

తిరుపతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. భూమన దగ్గర అనిల్‌రెడ్డి కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి తిరుపతిలోని శ్రీనివాసం వసతిగృహం ఎదురుగా 'ఎస్వీపీ బైక్ రైడర్స్ అండ్ రెంటల్స్' పేరుతో కార్యాలయం ఉంది. ఇక్కడ పవన్ అనే గిరిజన యువకుడు బైక్ అద్దెకు తీసుకుని కొంతకాలంగా అద్దె చెల్లించడం లేదు. బైక్ తిరిగి ఇవ్వలేదు. పవన్ కోసం గాలిస్తుండగా తిరుపతి రైల్వే స్టేషన్ వద్ద అనిల్‌కు తారసపడ్డాడు. అక్కడి నుంచి పవన్‌ను అనిల్ రెడ్డి, జగ్గారెడ్డి అలియాస్ జగదీష్, దినేష్‌లు ఎస్వీపీ రెంటల్స్ కార్యాలయానికి తీసుకొచ్చి చితకబాదారు. దాడి చేస్తుండగా తీసిన వీడియోలను పవన్ తండ్రికి పంపించారు. పవన్ ఇవ్వాల్సిన డబ్బులు కడతానని అతని తండ్రి చెప్పడంతో వదిలేశారు. అనిల్‌రెడ్డిపై ఇప్పటికే ఆరు కేసులు ఉన్నాయి. అతన్ని అదుపులోకి తీసుకొని విచారించిన తర్వాత జగదీష్‌ను అదుపులోకి తీసుకున్నాం. మరో నిందితుడు దినేష్ కోసం గాలిస్తున్నాం.. త్వరలో పట్టుకుంటాం. దాడి చేసింది దినేష్, అనిల్‌రెడ్డి అని తేలింది. నిందితులపై కిడ్నాప్, హత్యాయత్నం కేసులు నమోదు చేశాం. రౌడీషీట్ ఓపెన్ చేస్తామని డీఎస్పీ తెలిపారు.

### సూత్రధారులనూ వదలం: హోంమంత్రి అనిత

తిరుపతి వైసీపీ అరాచక ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. రౌడీ రాజకీయం చేస్తుంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనని స్పష్టం చేశారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఈ ఘటన వెనక ఉన్న సూత్రధారులను కూడా వదిలేది లేదని హెచ్చరించారు. వైసీపీ రాక్షస మనస్తత్వానికి ఈ దాడులు నిదర్శనమన్నారు. ఇప్పుడు దాడి చేసిన వారిని పరామర్శించేందుకు పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి బయలుదేరతాడా అని మంత్రి అనిత ఎద్దేవా చేశారు.

### ఆగడాలు సాగనివ్వం: మంత్రి అనగాని

పవన్ అనే దళిత యువకుడిపై వైసీపీ నేతలు దారుణంగా దాడి చేశారని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ప్రశాంత తిరుపతిలో ఇలాంటి ఘటనలు దారుణమన్నారు. ఈ ఘటనలో నిందితులు అనిల్, జగ్గారెడ్డి .. భూమన కరుణాకర్ రెడ్డి ఇంట్లో దొరికారు. రౌడీ షీటర్లకు మాజీ ఎమ్మెల్యే ఆశ్రయం ఇవ్వడం దారుణం. ఘటనపై ఎస్పీతో మాట్లాడాను. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం. కరుణాకర్‌రెడ్డి, అభినయ్‌రెడ్డి ఆగడాలు కట్టడిచేస్తామని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

తిరుపతిలో వైసీపీ నేత అరాచకాలను టీడీపీ నేతలు నరసింహయాదవ్, శాప్ ఛైర్మన్ రవినాయుడు తీవ్రంగా ఖండించారు. ప్రశాంతమైన తిరుపతిలో ఇలాంటి ఘటనలు బాధాకరం అన్నారు అమాయక యువకుడిపై దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్ష తప్పదని స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రికి హజ్ యాత్రికుల కృతజ్ఞతలు

- **24 గంటల్లో రూ.లక్ష రాయితీ చెల్లింపుపై హర్షం**
- **మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను కలిసిన విజయవాడ ఎంబార్కేషన్ యాత్రికులు**




అమరావతి (చైతన్యరథం): విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఎంపిక చేసుకున్నప్పటికీ, తక్కువ యాత్రికుల సంఖ్య కారణంగా విజయవాడ నుండి విమాన సర్వీసు రద్దుతో హైదరాబాద్ నుండి హజ్ యాత్రను పూర్తి చేసి ప్రభుత్వ రాయితీని అందుకున్న యాత్రికులు.. సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

చేతుల్లో థ్యాంక్ యు సీఎం సార్ అనే ప్లకార్డులు పట్టుకుని ముస్లిం మత పెద్దలు, సీనియర్ ఇమాములతో పాటు గురువారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను యాత్రికులు కలిశారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఎంచుకున్న హజ్ యాత్రికులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తామని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు దృష్టికి తమ కృతజ్ఞతలను తీసుకువెళ్లాలని మంత్రి ఫరూక్ ను కోరారు. ఇచ్చిన హామీ మేరకు విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఎంచుకున్న 72 మంది యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున రూ.72 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి 24 గంటల వ్యవధిలోనే బ్యాంక్ అకౌంట్లకు జమ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ 2026 హజ్‌కి విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఎంచుకున్న వారికి రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తామని వెల్లడించారు. ఏపీ నుంచి హజ్ కు వెళ్లే వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నూలుపోగుతో నాగరికత నేశారు..



- **ఎన్టీఆర్‌నుంచి చంద్రబాబు వరకూ నేతన్నలకు టీడీపీ అండ**
- **చేతి మగ్గాలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్**
- **త్వరలోనే నేతన్న భరోసా కింద రూ.25 వేలు అందజేత**
- **జగన్ గత ఐదేళ్లూ చేనేత రంగాన్ని నాశనం చేశారు..**
- **చేనేతల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి కట్టుబడి ఉంది**
- **సాంఘిక సంక్షేమ మంత్రి డోలా స్పష్టీకరణ**

బాపట్ల/ చీరాల (చైతన్య రథం): చేనేతల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. గురువారం బాపట్ల జిల్లా చీరాలలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు డోలా, ఎస్ సవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ... నూలుపోగుతో అందమైన వస్త్రాలను నేసి సమాజానికి నాగరికత నేర్పిన ఘనత నేతన్నలకే దక్కుతుందన్నారు. అన్న ఎన్టీఆర్‌నుంచి చంద్రబాబు వరకు చేనేతలకు అండగా టీడీపీ నిలబడిందన్నారు. చేనేతల మగ్గాలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ నేటినుంచి ఉచితంగా ఇవ్వనున్నట్టు వెల్లడించారు. నేతన్న భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.25 వేలు ఇవ్వనున్నామని, చేనేత వస్త్రాలపై 5శాతం జిఎస్టీ రీయింబర్స్‌మెంట్, త్రిఫ్ట్ నిధులు మంజూరు చేయనున్నట్టు చెప్పారు. జగన్ గత ఐదేళ్లూ చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో అప్పులు, ఆర్థిక ఇబ్బందులతో నేతన్నలు నూలుతోనే ఉరికొయ్యలకు వేలాడారన్నారు. చేనేతల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి డోలా స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎం మాలకొండయ్య, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఏలూరి సాంబశివరావు, నరేంద్ర వర్మ, జిల్లా కలెక్టర్ వెంకటమురళి, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అధిక సంఖ్యలో చేనేతలు పాల్గొన్నారు.




## ఆ ముగ్గురే చంపినట్లు.. లేఖపై సంతకం చేయమన్నారు

**- వివేకా కుమార్తె సునీత**



కడప (చైతన్యరథం): వివేకా హత్య కేసులో నిందితులుగా ఉన్నవారందరూ స్వేచ్ఛగా బయట తిరుగుతున్నారని.. బాధితులుగా ఉన్న తాము భద్రత పెట్టుకుని పులివెందులకు రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత దంపతులు కడప ఎస్పీ అశోకుమార్‌ను గురువారం కలిశారు. వివేకా హత్య కేసు తాజా పరిణామాలను ఎస్పీకి సునీత, రాజశేఖర్రెడ్డి వివరించారు. సుప్రీంకోర్టులో నిందితుల బెయిల్ రద్దు పిటిషన్ దృష్ట్యా ఎస్పీతో వారు సమావేశమయ్యారు. అనంతరం సునీత మీడియాతో మాట్లాడారు. జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా రెండు రోజులుగా పులివెందులలో జరుగుతున్న ఘటనలు చూస్తుంటే మా నాన్న వివేకా హత్య గుర్తొస్తోంది. గొడ్డలిపోటుతో వివేకా పడి ఉంటే అప్పుడు గుండెపోటు అని చెప్పారు. తరువాత టీడీపీ నేతలు చంపారని నమ్మబలికారు. నారాసుర రక్త చరిత్ర అని, టీడీపీ వారే చేశారని నన్ను నమ్మించారు. పోలీసులను బెదిరించి క్రైమ్ సీనులో ఆధారాలన్నీ తుడిచేశారు. హత్య తర్వాత ఓ లేఖ తెచ్చి మా నాన్నను ఆదినారాయణరెడ్డి, సతీష్ రెడ్డి, బీటెక్ రవి చంపినట్లు సంతకం చేయమంటే నేను చేయలేదు. అవినాష్‌రెడ్డి అనుచరులు పోలీసులను బెదిరించారు. ఇప్పుడు జడ్పీటీసీ ఉప ఎన్నికల్లోనూ అదే జరుగుతోంది. సురేష్ అనే నా బంధువుపై దాడి చేసి అలాగే నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు పోలీసులను బెదిరించి హత్యాస్థలంలో సాక్ష్యాధారాలు లేకుండా చేసిన వ్యక్తులు, ఇపుడు పులివెందుల పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీనే బెదిరిస్తున్నారన్నారు. ఈ నెల ఎనిమిదో తేదీన వైఎస్ వివేకానందరెడ్డి జయంతి. ఆ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కుటుంబంతో కలిసి కడపకు వచ్చారు. అయితే పులివెందులలో పరిస్థితులు చూసి తన తల్లి భయపడుతోందని సునీత అన్నారు. న్యాయం కోసం కొట్లాడుతూ ఎందుకు భయపడాలి. ఆరేళ్లుగా వివేకా హత్య కేసుపై పోరాడుతూనే ఉన్నా. ఇప్పటి వరకు దోషులకు శిక్ష పడలేదు. వివేకాను నేను, నా భర్త చంపించినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలని సునీత అన్నారు.

# యూరియాపై ఆందోళన వద్దు

## రైతుల అవసరాలకు తగ్గట్లుగా సరఫరా - మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి సమీక్షా సమావేశం

బనగానపల్లె (చైతన్యరథం): నంద్యాల జిల్లాలో ప్రతి రైతుకు అవసరమైన మేరకు యూరియాను అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి భరోసా ఇచ్చారు.యూరియా కృత్రిమ కొరతపై బనగానపల్లెలో గురువారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో రైతులు అభద్రతాభావంతో అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేసి, కృత్రిమ కొరత సృష్టించవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు.. ఈ ఏడాది పంటలు ఎక్కువగా సాగైన క్రమంలో భవిష్యత్తులో యూరియా కొరత ఏర్పడుతుందనే ముందుచూపుతో చాలా మంది రైతులు అదనంగా యూరియా కొనుగోలు చేసి, నిల్వ చేసుకోవటం సరికాదని మంత్రి పిలుపునిచ్చారు.. దీని వలన మిగిలిన రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయన్నారు.. ఈ కృత్రిమ కొరతను నివారించేందుకు రైతులు తమకు అవసరం ఉన్నమేరకే యూరియాను కొనుగోలు చేయాలన్నారు..

ఈ అంశంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో మంత్రి ప్రత్యేకంగా ఫోన్‌లో మాట్లాడి, నంద్యాల జిల్లాకు రావాల్సిన 10 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సాధ్యమైనంత త్వరగా సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు త్వరలో నంద్యాల జిల్లాకు ఇవ్వాల్సిన యూరియాను సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ నెలలో దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయనున్న క్రమంలో.. యూరియా దొరకదనే అపోహలకు రైతులు లోనుకావద్దని మంత్రి జనార్థన్ రెడ్డి హితవు పలికారు.. ప్రతి రైతుకు అసరమైన మేరకు యూరియాను అందించే బాధ్యత మా కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. మంత్రితో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో డీఏఓ



వెంకటేశ్వర్లు, కోవెలకుంట్ల ఏడీఏ సుధాకర్, నంద్యాల ఏడీఏ ఆంజనేయులు, బనగానపల్లి, కోవెలకుంట్ల, సంజామల మండల ఏఓ లు పాల్గొన్నారు.

నంద్యాల జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ముందస్తుగా వర్షాలు కురవడంతో... మే, జూన్ నెలల నుంచే నందికొట్కూరు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ డివిజన్ లలో మొక్కజొన్న, మినుము, సోయాబీన్ సాగు విస్తీర్ణం పెరిగింది. జిల్లాలో సాధారణ విస్తీర్ణం 238453 హెక్టార్లు కాగా, ఇప్పటివరకు 161919 హెక్టార్ల మేరకు పంట సాగు చేశారు. అదే సమయంలో జిల్లాలో ముందుగా వర్షాలు కురవడం, కాల్వలకు సాగు నీరు జూలై మాసంలో విడుదల చేయడం వల్ల పంట విస్తీర్ణం గతేడాదితో పోలిస్తే దాదాపు ఆగస్ట్ మొదటి వారానికి 55000 హెక్టార్లు పెరిగింది. అంతేకాకుండా ఈ సంవత్సరం దాదాపుగా 75,000 హెక్టార్లలో వరి సాగు జరుగుతుందని అధికారులు అంచనా వేశారు. అంటే సాధారణ సాగు కన్నా 15,000 హెక్టార్లు అధికంగా ఉంటుందని అంచనా. మొక్కజొన్న పంట గత సంవత్సరం కంటే 20,000 హెక్టార్లు లలో అధికంగా సాగు చేస్తున్నారు.

# సెర్ప్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు ఏర్పాట్లు

**- సామాజిక పెన్షన్ దారులకు స్మార్ట్ కార్డులు, పాసుపుస్తకాల జారీ**

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



అమరావతి (చైతన్యరథం): ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు బ్యాంకులు ఆమోదించిన సూక్ష్మ రుణప్రణాళికకు సంబంధించి రూ. 14,369 కోట్ల మొత్తాన్ని త్వరితగతిన ఎస్‌హెచ్‌జి లకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో ఆ శాఖ పనితీరుపై అధికారులతో గురువారం మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1,71,264 స్వయం సహాయక సంఘాలకు (ఎస్‌హెచ్‌జి) సూక్ష్మ రుణప్రణాళిక ద్వారా నిధులు ఇవ్వాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని, అందుకనుగుణంగా ఆయా రుణాలను త్వరితగతిన అందజేయాలని సూచించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఏర్పాటై 25 ఏళ్లు అయిన సందర్భంగా, సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు ఉత్పత్తి దారుల సంఘాలను బలోపేతం చేసి వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు ప్రక్రియ చేపట్టాలని, అందుకు అనుభవం ఉన్న సంస్థల సేవలను ఉపయోగించు కోవాలన్నారు. మండల సమాఖ్యలకు, ఎఫ్ పి ఓ లకు ఇప్పటి వరకు ఇచ్చిన సామాజిక పెట్టుబడి నిధి మొత్తాన్ని ఆడిట్ చేయించి, నూరు శాతం వసూలు చేయటానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దారులకు స్మార్ట్ కార్డులు, పాస్ పుస్తకం ఇవ్వటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో సర్ప్ సీఈవో వాకాటి కరుణ, అడిషనల్ సీఈవో శ్రీరాములునాయుడు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

**- మంత్రి కొలుసు పార్థసారథి**

నూజివీడు (చైతన్యరథం): పేద మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు కేటాయిస్తోందని, ఆపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంలో పట్టణానికి చెందిన ఏడు కుటుంబాలకు రూ. 6,08,832, నూజివీడు మండలంలో 9 మందికి రూ. 3,87,505, ఆగిరిపల్లి మండలంలో 12 కుటుంబాలకు రూ. 8,00147, ముసునూరు మండలంలో 11 కుటుంబాలకు రూ. 7,19,545, చాట్రాయి మండలంలో 4 కుటుంబాలకు రూ. 3,50,061, ఇతర ప్రాంత వాసుల 3 కుటుంబాలకు రూ. 1,58,134 విలువైన చెక్కులను మంత్రి గురువారం అందజేశారు. నియోజకవర్గానికి చెందిన పలువురు వైద్యం చేయించుకొని బిల్లుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోగా బాధితులకు చెక్కులను అందజేశారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను తమ కార్యాలయంలో అందజేస్తే



ముఖ్యమంత్రి సహాయ నిధినుండి వెంటనే ఆర్థిక సహాయం అందేలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కాగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న తమ కుటుంబాలను ఆదుకున్నారన్నారు.

### బంగారు కుటుంబాల దత్తతపై..

# నీడ్ అసెస్మెంట్ సర్వే రెండు రోజుల్లో పూర్తి

**- అధికారులకు సీఎస్ ఆదేశం**

**- దత్తత స్వచ్ఛందమే, ఎవరినీ బలవంతం చేయొద్దు**

అమరావతి (చైతన్యరథం): బంగారు కుటుంబాలను మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దత్తత తీసుకోవాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యమని ఈ విషయంలో ఎవరినీ బలవంతం చేయవద్దని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) కె.విజయానంద్ స్పష్టం చేశారు. బంగారు కుటుంబాల అవసరాలకు సంబంధించిన నీడ్ అసెస్మెంట్ సర్వేను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర పీ-4 ఫౌండేషన్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు, ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలు, జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికలు, జిల్లాల్లో పీపీపీ విధానంలో ప్రాజెక్టులు, తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఆగష్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకోవాలనేది లక్ష్యం కాగా ఇప్పటి వరకు 10 లక్షల 10వేల బంగారు కుటుంబాలను లక్షా 12వేల మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు. బంగారు కుటుంబాలకు సంబంధించిన అవసరాలను దత్తత తీసుకున్న మార్గదర్శులు ద్వారా కల్పించేందుకు నిర్దేశించిన నీడ్ అసస్మెంట్ సర్వే ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టం



చేశారు. స్వర్ణ ఆంధ్ర పీ-4 కు సంబంధించి ఇప్పటికే సీఎం స్థాయిలో ప్రజాప్రతిధులు, అధికారులకు పూర్తి అవగాహన కల్పించామన్నారు. దీనిపై ఎలాంటి సందేహాలకు అవకాశం లేదని అన్నారు. అంతేగాక పీ-4పై సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా హేండ్ బుక్‌ను కూడా రూపొందించి అందరి జిల్లా కలెక్టర్లకు షేర్ చేశామన్నారు. దానిలోని అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుని ఆప్రకారం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ హేండ్ బుక్‌ను క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి కూడా షేర్ చేయాలని సీఎస్ సూచించారు.

అనంతరం జిల్లాల్లో పబ్లిక్ ప్రవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) ప్రాజెక్టులకు సంబంధించి మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో భూమిని గుర్తించాలని కలెక్టర్లను సీఎస్ విజయానంద్ ఆదేశించారు. ఈ ప్రాజెక్టుల ఏర్పాటుకు సంబంధించి బడ్జెట్లో తగిన నిధులు ప్రత్యేకంగా కేటాయించామని, దీనిపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. పట్టణ స్థానిక సంస్థల్లో ఈ ప్రాజెక్టుల ఏర్పాటుకు తగిన భూమిని గుర్తించి ఆ వివరాలను జూజూజూ.అఅఎప్రఅ.ఖజూఎటటం.అఅ వెబ్ సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు.

రాష్ట్రంలో 2027-28 నాటికి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఇ పార్కు వంతున 175 నియోజవక్గాల్లో 175 ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటుకు సంబంధించి భూసంబంధిత అంశాలు, జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికల గురించి రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ జిల్లాల్లో ఎక్కడెక్కడ భూములు అందుబాటులో ఉన్నాయో వాటిని వెంటనే గుర్తించాలని కలెక్టర్లకు సూచించారు. ఇప్పటికే 98 ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటుకు తగిన భూములను కలెక్టర్లు గుర్తించగా 54 పార్కులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు కూడా జరిగాయని వివరించారు.

ఈ సమావేశంలో ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్, దేవాదాయ,ఆర్థిక శాఖల కార్యదర్శి వినయ్ చంద్, ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్, సిఇఒ ఎంఎస్ఎంఇ విశ్వ, ఆర్టీజీఎస్ సిఇఒ ప్రఖర్ జైన్, ప్రణాళికా శాఖ జెఎస్ అనంత శంకర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే వర్చువల్‌గా రాష్ట్ర ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన శిశువుల భవిష్యత్తుకు పునాది తల్లిపాలు

● అంగన్వాడీల్లో తల్లిపాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలి

● తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): "తల్లి పాలు బిడ్డకు జీవనాధారం. శిశువుల ఆరోగ్య భద్రతకే మొదటి పునాది" అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. అంగన్వాడీల్లో తల్లి పాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ బ్రెస్ట్‌ఫీడింగ్ వారోత్సవాల్లో చివరి రోజు సందర్భంగా సాలూరులో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... "తల్లి పాలు బిడ్డకు జీవనాధారం. ఇది శిశువుకు ప్రకృతి ఇచ్చిన ముద్దు లాంటిది. తల్లి పాల తాగిన బిడ్డలకు డయేరియా, నిమోనియా వంటి వ్యాధులు దరిచేరవు. శిశువు ఎదుగుదలకు కావలసిన అన్ని పోషకాల సమ్మేళనం తల్లి పాలులో ఉంటుంది. పుట్టిన 30 నిమిషాల్లో ఇచ్చే ముర్రుపాలు బిడ్డకు ప్రథమ టీకాలాంటి రక్షణ కలిగిస్తాయి. పాలలోని యాంటీబాడీలు శిశువుకు రోగనిరోధక శక్తిని కలిగిస్తాయి. తల్లి పాల వల్ల తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు – బరువు తగ్గడం, గర్భాశయ సంకోచం, క్యాన్సర్ ప్రమాదం తగ్గడం లాంటి ప్రయోజనాలున్నాయి. తల్లి పాలిచ్చే తల్లులలో బిడ్డలతో మానసిక బంధం మరింత బలపడుతుంది. 6 నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలి (ఎక్స్‌క్లూసివ్ బ్రెస్ట్‌ఫీడింగ్). 6 నెలల తర్వాత తగిన అనుబంధ ఆహారంతో పాటు తల్లి పాలను కనీసం 2 సంవత్సరాల వరకూ కొనసాగించాలి. తల్లి లేదా బిడ్డ తేలికపాటి అనారోగ్యంలో ఉన్నా పాలివ్వటం ఆపకూడదు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు తల్లిపాలపై అవగాహన, సూచనలు ఇవ్వాలి. అంగన్వాడీ సెంటర్లలో 'బాల సంజీవని' పేరిట బిడ్డలకు బాలామృతం ఇప్పటికే అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారని మంత్రి సంధ్యారాణి తెలిపారు. ప్రతి బస్‌స్టాండ్, ప్రభుత్వ కార్యాలయంలో తల్లి పాలు ఇవ్వడానికి ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని సూచించారు.

## అభివృద్ధి పథంలో మరింత ముందుకు గుడివాడ

● రూ.4 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల



గుడివాడ (చైతన్యరథం): అభివృద్ధి పథంలో గుడివాడ మరింత ముందుకు దూసుకుపోతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. కుప్పం తర్వాత గుడివాడకే స్పెషల్ గ్రాంట్ నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గుడివాడ పట్టణంలో రూ.4 కోట్ల స్పెషల్ గ్రాంట్ నిధులతో నిర్మించనున్న రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాము గురువారం ఉదయం ప్రారంభించారు. మొదటి ప్యాకేజీ అభివృద్ధి పనుల్లో భాగంగా 2వ వార్డు టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్డు మరియు డ్రైనేజ్ నిర్మాణ పనులను... మూడో వార్డులోని రాజేంద్రనగర్ నాలుగవ లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాము భూమి పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. రాజేంద్రనగర్ నాలుగో లైన్ ఎండ్ టూ ఎండ్ వరకు నిర్మాణాలు జరిగేలా భాగస్వామ్యం అవుతామని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు... ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకురావడంతో ఆయన స్వాగతించారు. స్థానికుల సహకారంతో నాలుగో లైన్ మోడల్ రోడ్డుగా అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సింహాద్రి మనోహర్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము సూచించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.... కూటమిపాలనలో కుప్పం టౌన్ తర్వాత గుడివాడకు మాత్రమే 10 కోట్ల స్పెషల్ నిధులు సీఎం చంద్రబాబు మంజూరు చేశారన్నారు. ఆ నిధులతో ఇప్పటివరకు రోడ్ల ముఖం చూడని ధనియాల పేట, న్యూ ఇందిరా నగర్, వాంబే కాలనీలలో ఆరు కోట్ల నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మిగిలిన నాలుగు కోట్లను ప్యాకేజీలుగా విభజించి పలు ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. ఇవి కాక మరో 8 కోట్ల నిధులతో చేయనున్న అభివృద్ధి పనులకు అడ్మినిస్ట్రేషన్ అనుమతులు వచ్చాయని, సిఆర్డిఏ సాంకేతిక అనుమతులతో రానున్న కొద్ది రోజుల్లోనే ఆ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్న గుడివాడకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్న సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు. పి.4 స్ఫూర్తితో రాజేంద్రనగర్ నాలుగో లైన్ మోడల్ రోడ్డుగా అభివృద్ధి చెందేందుకు ముందుకు వచ్చిన స్థానికులను ఎమ్మెల్యే రాము అభినందించారు.మరింత మంది ముందుకు వచ్చి అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యంలో కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.

# పండుగ వాతావరణంలో ఏపీఎల్ సీజన్ -4

● అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం : ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్




విశాఖపట్నం (చైతన్యరథం): గత ఏపీఎల్ సీజన్స్ కంటే ఏపీఎల్ సీజన్ – 4 ఐపీఎల్ తరహాలో చాలా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామని, ఏపీఎల్ సీజన్ -4 నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో పూర్తి చేయటం జరిగిందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. వైజాగ్ ఏసీఏ -4, ఏడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆగస్టు 8వ తేదీ నుంచి ఏపీఎల్ సీజన్ -4 ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్, సెక్రటరీ ఎంపీ సానా సతీష్ బాబు గురువారం వైజాగ్ స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించారు. గ్రౌండ్ ఫ్లడ్ లైట్స్ పరిశీలించి, ఇతర ఏర్పాట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఏపీలోని క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించడమే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ప్లేయర్స్‌తో పాటు, ప్రేక్షకులకి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు ఆంధ్ర ప్రీమియర్ లీగ్-4 (ఏపీఎల్-4) ఎడిషన్‌ను శుక్రవారం ప్రారంభిస్తామని ఏపీఎల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు తెలిపారు. ఇందులో ఏడు జట్లు తలపడతాయని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. ఏపీఎల్ బ్రాండ్ అంబాసిడర్గా సినీనటుడు వెంకటేశ్ ఉన్నారని తెలిపారు. ఏపీఎల్ విజేతకు రూ.35 లక్షలు, రన్నర్సు రూ.25 లక్షలు నగదు బహుమతి ఉంటుందన్నారు. అండర్ 16 క్రీడాకారులకూ అవకాశం ఇచ్చినట్లు వివరించారు. ఇందులో ప్రతిభ చూపేవారికి మంచి భవిష్యత్తు ఉంటుందని.. ఐపీఎల్ సెలెక్టర్లు కూడా ఈ మ్యాచ్లు చూసేందుకు వస్తున్నారని వివరించారు. మ్యాచ్లో డీఆర్ఎస్ విధానం తెస్తున్నట్లు తెలిపారు. ప్రవేశం ఉచితంగా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ మ్యాచ్లను సోనీ స్పోర్ట్స్ ద్వారా ప్రత్యక్షప్రసారం చేయనున్నట్లు పేర్కొన్నారు. సింహాద్రి వైజాగ్, తుంగభద్ర వారియర్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ, కాకినాడ కింగ్స్, విజయవాడ సన్షైన్, భీమవరం బుల్స్, అమరావతి రాయల్స్ జట్లు పోటీల్లో తలపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, ఏసీఏ కౌన్సిలర్ దంతు గౌరు విష్ణుతేజ్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సి.వో.వో గిరీష్ డోంగ్రే లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ పేలడంతో ముగ్గురు మృతి



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ ఫిషింగ్ హార్బర్ సమీపంలో ఘోర ప్రమాదం జరిగింది. స్క్రాప్ షాప్‌లో గ్యాస్ సిలిండర్ పేలడంతో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనలో మృతదేహాలు చెల్లాచెదురై గుర్తుపట్టలేని విధంగా మారిపోయాయి. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా వారిని ఆసుపత్రికి తరలించారు. భారీ శబ్దం రావడంతో స్థానికులంతా ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఏం జరిగిందో తెలియక కాసేపు ఆందోళనకు గురయ్యారు. ఆ తర్వాత షాపు దగ్గరకు చేరుకుని విషయం తెలుసుకున్నారు. అనంతరం ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను వెలికి తీసి శవ పరీక్ష నిమిత్తం హాస్పిటల్‌కి తరలించారు. గ్యాస్ సిలిండర్ పేలుడు క్షతగాత్రులను విశాఖ కేజీహెచ్‌లో నగర సీపీ శంఖబ్రత బాగ్చి పరిశీలించారు. సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, ఇతర డాక్టర్లతో ఆయన మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీపీ కోరారు. మృతుల వివరాలు: ఘటనా స్థలాన్ని విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, కలెక్టర్ హరేందిర ప్రసాద్ పరిశీలించారు. గాయపడిన వారికి కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నామని అన్నారు. దుకాణ యజమాని గణేష్, పక్క దుకాణదారుడు శ్రీను మృతి చెందినట్లు కలెక్టర్? వెల్లడించారు. అదే విధంగా ముత్యాలు అనే మరో వ్యక్తి మృతి చెందినట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన సమయంలో దుకాణంలో పనిచేసే రంగ, ఎల్లాజి, సన్యాసికి తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. క్షతగాత్రుల పరిస్థితి కొంత విషమంగా ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. విశాఖ ఫిషింగ్ హార్బర్ గ్యాస్ సిలిండర్ ప్రమాదంపై హోం మంత్రి అనిత స్పందించారు. నగర పోలీస్ కమీసనర్, ఫైర్ డిపార్ట్?మెంట్ అధికారులతో ఫోన్?లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు హోంమంత్రి అనిత ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాద ఘటనపై జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై సీపీతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయపడినవారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# సీదిరి అప్పలరాజు నిందారోపణలు సరికాదు



పలాస (చైతన్యరథం): మా సామాజికవర్గంలోని భార్యాభర్తల తగాదా విషయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష డబ్బులు తీసుకున్నారని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు నిందారోపణలు చేయడం సరికా దని కళింగ కోమటి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు అన్నారు. నగరం లోని కళింగ వైశ్య కల్యాణ మండపంలో విలేకరులతో మాట్లాడుతూ.. భార్యాభర్తల మధ్య వివాదం ఉందని పలాసకు చెందిన తంగుడు కవిత గతంలో వైసీపీ నాయకులు చుట్టూ తిరిగినప్పటికీ పరిష్కారం చూపలేద న్నారు. అప్పటి మంత్రి సీదిరి అప్పలరాజును ఆశ్రయించినా పట్టించుకోలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత న్యాయం చేయాలని తమ సామాజికవర్గంలో ఉన్న వైసీపీ, టీడీపీ పెద్దలందరితో పాటు ఎమ్మెల్యే శిరీషను కలిశారన్నారు. మానవత్వంతో శిరీష స్పందించి ఎస్సీతో పాటు ఇరువర్గాలతో చర్చించి కవితను అత్తవారింటికి పంపించారన్నారు. అయితే ఈ విషయంలో ఎమ్మెల్యే శిరీషను దోషిగా చూపించాలన్న కుట్రతో అప్పలరాజు అవమానించేలా మాట్లాడడం తగదన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో కళింగ కోమటి సంఘ నేతలు కొరాడ హరగోపాల్, జామి భీమశంకర్, అంధవరపు ప్రసాద్, కోరాడ రమేష్, చైతన్య ప్రభు, పెదబాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**'మనం ఎప్పటికి ఒకటి గుర్తుంచుకోవాలి... అన్యాయంతో రాజీపడటం అంటే మనం అతిపెద్ద నేరం చేసినట్లే' - నేతాజీ సుభాష్ చంద్రబోస్**

# నిడదవోలు పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు

## ● పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి దుర్గేష్ హామీ



నిడదవోలు (చైతన్యరథం): ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిడదవోలు పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కలిసి పనిచేద్దామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. గురువారం నిడదవోలు మున్సిపాలిటీ కార్యాలయంలో టౌన్ మాస్టర్ ప్లాన్‌పై జరిగిన అఖిలపక్ష భేటీ చర్చలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిడదవోలు టౌన్ మాస్టర్ ప్లాన్, పట్టణ అభివృద్ధి, సుందరీకరణ, మౌలిక సదుపాయ కల్పన తదితర అంశాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం జరిగిన చర్చలో పలు పార్టీల నాయకులు పట్టణ అభివృద్ధికి సంబంధించిన ఆలోచనలు, అభిప్రాయాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏ విధమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్న అంశంపై మాస్టర్ ప్లాన్ ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... ఏ పట్టణానికైనా మాస్టర్ ప్లాన్ అనేది ముఖ్యమైన డాక్యుమెంట్ అని తెలిపారు. స్థానిక ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని క్షేత్రస్థాయి నుండి పైస్థాయి వరకు అభిప్రాయాలు, ఆలోచనలు తెలుసుకొని తదనుగుణంగా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసుకొని అమలు చేయాల్సి ఉంటుందని చెప్పడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 2047కు 100 ఏళ్లు పూర్తి చేసుకునే సందర్భంగా వికసిత్ భారత్ -2047 ప్రణాళికను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టారని, ఈ సందర్భంగా దేశంలోని అన్ని ప్రాంతాలు, రాష్ట్రాల ప్రజల అభిప్రాయాలు సేకరించి తదనుగుణంగా దేశాభివృద్ధి చేయాలని సంకల్పించినట్లు మంత్రి దుర్గేష్ ఉదహరించారు. ఈ క్రమంలో స్వర్ణాంధ్ర-2047ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూపొందించారని తెలిపారు. 2047 నాటికి ఏపీని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని భావిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి జిల్లా, ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం, ప్రతి గ్రామానికి అవసరమైన అభివృద్ధి ప్రణాళికలు రచించాలని ఆదేశించినట్లు వెల్లడించారు. నిడదవోలు పట్టణం నేలపై పుట్టినవారికి ప్రాంతంపై మమకారం ఉంటుందని, తమ ప్రాంతం వారు ఏ విధంగా ఉండాలో ఊహించుకుంటున్నారో అలాంటి ఆలోచనలు తెలుసుకొని మాస్టర్ ప్లాన్ విజన్‌ను రూపొందించామన్నారు. ఈ ప్రణాళిక తయారీలో అస్పష్టమైన విషయాలుంటే తమ దృష్టికి తేవాలని అధికారులు నోటీసుల ద్వారా పబ్లిక్ డొమైన్‌లో పెట్టినట్లు మంత్రి తెలిపారు.

# నందిగామలో సృజన ఫౌండేషన్ 8వ బ్యాచ్ కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కేంద్రం ప్రారంభం..



నందిగామ (చైతన్యరథం): పట్టణంలోని చైతన్య కాలేజ్ సమీపంలో సృజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 8వ బ్యాచ్ కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కేంద్రం గురువారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సృజన ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరియు సమాజంలో వారు చేస్తున్న సామాజిక సేవల గురించి సౌమ్య విశేషంగా ప్రశంసించారు. సృజన ఫౌండేషన్ గత కొన్నేళ్లుగా నిరంతరం సమాజంలోని నిరుపేద మరియు అవకాశాలు లేని వర్గాలకు చెందిన మహిళల సాధికారత కోసం కృషి చేస్తోంది. కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ద్వారా మహిళలకు ఉచితంగా కుట్టు మరియు టైలరింగ్ శిక్షణ అందించడం ద్వారా వారిని ఆర్థికంగా స్వావలంబనగా తీర్చిదిద్దడం ఈ సంస్థ లక్ష్యం. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు వందలాది మహిళలు శిక్షణ పొంది, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకున్నారు. ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ తంగిరాల సౌమ్య, "సృజన ఫౌండేషన్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమన్నారు. సృజన ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ... ఈ 8వ బ్యాచ్‌లో శిక్షణ పొందే మహిళలకు ఆధునిక కుట్టు యంత్రాలు, డిజైనింగ్ టెక్నిక్‌లు మరియు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, స్థానిక కూటమి నాయకులు, సృజన ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పెడనలో ఘనంగా చేనేత జాతీయ దినోత్సవం

పెడన (చైతన్యరథం): చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి చేనేత పరిశ్రమ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జూలై 7, 2015లో ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించిందన్నారు. చేనేత రంగం దేశ అద్భుతమైన సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా మరియు దేశంలో ఒక ముఖ్యమైన జీవనోపాధి వనరుగా ఉందని, చేనేత కార్మికులు మరియు అనుబంధ కార్మికులలో 70% మంది మహిళలే కాబట్టి మహిళా సాధికారతకు ఈ రంగం ఎంతో కీలకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవల్సిన చర్యలపై దృష్టి పెట్టిందని కృష్ణ ప్రసాద్ అన్నారు. అందులో భాగంగానే చేనేత కార్మికుల కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తుని అలాగే త్రిఫ్ట్ ఫండ్ బకాయిలు రూ.5 కోట్లను నేడు విడుదల చేయనున్నదని తెలిపారు. చేనేత ఉత్పత్తులపై విధించిన జీఎస్టీ వలన మార్కెటినింగ్ కి ఇబ్బందిగా మారిందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో దాన్ని




కూడా రాష్ట్ర ప్రభుత్వంమే భరించే విధంగా నిర్ణయం తీసుకుందని కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. భవిష్యత్తులో పరిశ్రమ అభివృద్ధికి, సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత పరిశ్రమ పెద్దలు కట్టా హేమసుందరమూర్తి, భట్ట శివశంకర్, వాసు, చేనేత జౌళి సహాయ సంచాలకులు, సాయిప్రసాద్, చేనేత శాఖ అధికారులు పాల్గొన్నారు.

**'పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే... దేశానికి నిజమైన స్వాతంత్ర్యం' - ఎన్టీఆర్**

# బీసీల అభివృద్ధికి చంద్రబాబు ఎనలేని కృషి

## ●టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): బీసీలు అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎనలేని కృషిని చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు, శెట్టిబలిజ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చిట్టబోయిన రామలింగేశ్వర అన్నారు. గురువారం జంగారెడ్డిగూడెంలో పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీసీలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా అండగా ఉంటుందని వారి ఆర్థిక ప్రగతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గీత కార్మికులకు 10% మద్యం షాపులు కేటాయించడంతో పాటు చేనేత కార్మికుల కోసం ఐదు శాతం జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే భరించడం మగ్గాలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితం అదే విధంగా మరమగాలకు 500 యూనిట్ల విద్యుత్ రాయితీని కల్పించడం పట్ల ముఖ్యమంత్రికి మరియు కోటం ప్రభుత్వానికి బీసీల పట్ల ఉన్నటువంటి ప్రేమను తెలియజేస్తుందని అలాగే మత్స్యకారుల కోసం మత్స్యకార సేవలో అనే కార్యక్రమాన్ని ప్రారంభించి వారికి వేట నిషేధ సమయంలో 25 వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. నాయి బ్రాహ్మణుల కోసం బార్బర్ షాపుల్లో 150 నుంచి 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడీని అందించడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు వారు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు బీసీల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్రరాజు మండల రైతు అధ్యక్షుడు ఎల్కే వరప్రసాద్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ రాగానే శ్రీనివాసరావు ఎలికే తాతారావు పాల్గొన్నారు.

# నేతన్నలకు పెద్దన్న చంద్రన్న : వీరంకి

● 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తున్న ఘనత ఎన్డీయే కూటమి ప్రభుత్వానిదే

● ప్రపంచం అంతా చేనేతకు ప్రత్యేక గుర్తింపు తెస్తాం



విజయవాడ (చైతన్యరథం): నేతన్నల తలరాత మార్చిన ఘనత దివంగత సీఎం ఎన్టీఆర్ అయితే, నేతన్నలకు పెద్దన్నగా మన ముఖ్యమంత్రి చంద్రన్న నిలుస్తున్నారని, వారి ఆర్థిక పురోగతికి నిరంతరం పాటుపడుతున్నారని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి కొనియాడారు. 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురుమూర్తి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 50ఏళ్లకే పింఛన్లు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని, ఇప్పటి వరకు 50 శాతం పెట్టుబడితో మరమగ్గాలకు రూ.80 కోట్లు ఖర్చు పెట్టామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎంతోకష్టంగా జీవనం సాగిస్తున్న చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, మగ్గాలకు 500 యూనిట్లు ఉచితంగా కరెంట్ అందిస్తున్నామని, ప్రపంచం అంతా చేనేతకు ప్రత్యేక గుర్తింపు తెస్తామని గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి పేర్కొన్నారు. ప్రతీ చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25 వేలు ఇచ్చేలా నేతన్న భరోసా పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారని, అందుకు ఈ సందర్భంగా నేతన్నలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా టీడీపీ చేనేత కార్మికుల కోసం పోరాటం చేసిందని, రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్నా.. చంద్రబాబుకు మొట్టమొదట గుర్తుకువచ్చేది చేనేత కార్మికులేనన్నారు. నేతన్నలు నేసే బట్టలపై ఐదు శాతం జీఎస్టీని ప్రభుత్వమే భరిస్తుందని, ఏపీలో వివిధ ప్రాంతాల్లో చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని, తద్వారా వెంకటగిరి, మంగళగిరి, శ్రీకాళహస్తి, ఉప్పాడల్లో 1374 మందికి ఉపాధి దొరుకుతుందని, దీంతో పాటు అమరావతిలో త్వరలోనే హ్యాండ్ లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని, ఆదరణ - 3 కింద చేనేతల కోసం మరిన్ని కొత్త పథకాలు అమలు చేస్తామని సీఎం వెల్లడించటం చంద్రబాబుకు నేతన్నలపట్ల ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు. మన చేనేత కళాకారులకు ఎంతో గొప్ప పేరుందని, అగ్గిపెట్టేలో పట్టే చీరను నేసిన ఘనత మన నేతన్నల సొంతమన్నారు. దేశవిదేశాల్లోనూ చేనేతకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. నేతన్నలు తయారు చేసే వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉండేలా మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వం నేతలకు గుండెకోత మిగిల్చిందని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వ హయాంలో నేతన్నలు నిరాదరణకు గురయ్యారని, అయితే, చంద్రన్న ప్రభుత్వంలో వారికి 'ఆదరణ' కల్పించి వారికి మెరుగైన జీవనోపాధి కల్పించేందుకు, వారు తయారు చేసే ఉత్పత్తులకు మంచి డిమాండ్ వచ్చేలా చంద్రన్న పెద్దపీట వేస్తారని, నేతన్నలు ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కేల కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని గురుమూర్తి భరోసా ఇచ్చారు.

# పేదల పాలిట పెన్నిధి సీఎంఆర్ఎఫ్

●పలువురికి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): పేదల పాలిట పెన్నిధిగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తుందని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వ్యాఖ్యానించారు. వైసీపీకి చెందిన ముఖ్య కార్యకర్త మర్రిరెడ్డి వెంకటరెడ్డి భార్య ధనలక్ష్మి అనారోగ్య కారణాలతో బాధపడుతూ... సీఎంఆర్ఎఫ్ కోసం టీడీపీ కార్యాలయంలో అర్జీ పెట్టుకోగా నియోజకవర్గ ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా దాతృత్వంతో పార్టీలు నాకు ముఖ్యం కాదు... అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సైతం ప్రభుత్వ ఫలాలు అందాలని ఆ అర్జీని సీఎం రిలీఫ్ ఫండ్ అధికారులతో మాట్లాడి వైసీపీ ముఖ్య కార్యకర్త అయిన మర్రిరెడ్డి ధనలక్ష్మి భర్త వెంకటరెడ్డికి రూ.69,800 చెక్కును టీడీపీ కార్యాలయంలో అందించారు. గడిచిన 13 నెలలో పామరు నియోజకవర్గంలో 350 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. గత కొన్ని నెలలుగా పార్టీలతో సంబంధం లేకుండా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే కుమార్ రాజా స్వయంగా వారి చేతికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుబంధ గృహ భాగస్వామ్య ప్రాజెక్ట్స్‌కు ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదన అందలేదు

●రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలు వస్తే మంజూరు చేయటానికి కేంద్రం సిద్ధం



ఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): పట్టణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 కింద అనుబంధ గృహ భాగస్వామ్య ప్రాజెక్టులకు గణనీయమైన పురోగతి కనిపిస్తోంది. అయితే ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఏ ఒక్క అనుబంధ గృహ భాగస్వామ్య ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి ప్రతిపాదన కూడా కేంద్రానికి అందలేదు. గతంలో పాత విధానంలో మోనోలిథిక్ కాంక్రీట్ టెక్నాలజీ ద్వారా ఏపీలో 2.68 లక్షల ఇళ్లు మంజూరైనా, అప్పట్లో టెక్నాలజీ ఇన్నోవేషన్ గ్రాంట్ నిబంధనలు లేకపోవడంతో కేంద్ర సహాయం అందలేదని కేంద్ర హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ మంత్రిత్వశాఖ సహాయ మంత్రి టోకెన్ సాహు వెల్లడించారు. లోక్ సభలో ఎంపీ కేశినేని శివనాథ్ గురువారం ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 కింద అనుబంధ గృహ భాగస్వామ్య ప్రాజెక్ట్‌పై కేంద్ర హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ మంత్రి శాఖను ప్రశ్నించారు. కేంద్ర హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ మంత్రిశాఖ సహాయ మంత్రి టోకెన్ సాహు లిఖిత పూర్వకంగా బదులు ఇచ్చారు. ప్రస్తుతం ఈ పథకం కింద మహారాష్ట్ర రాష్ట్రానికి మాత్రమే ప్రయోజనం లభించిందని, మోడల్ 1 (ప్రభుత్వ రంగ నిర్మాణం), మోడల్ 2 (ప్రైవేట్ రంగ ప్రాజెక్టుల ద్వారా గృహ కొనుగోలు) రూపంలో 21,017 ఇళ్లతో కూడిన 8 ప్రాజెక్టులు మంజూరయ్యాయి. ఈ ప్రాజెక్టులు ప్రత్యామ్నాయ నిర్మాణ సాంకేతికతలతో చేపట్టబడినవిగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు కేంద్రం రూ.60.44 కోట్లు, రాష్ట్రం రూ.30.22 కోట్లు కలిపి మొత్తం రూ.90.64 కోట్ల 'టెక్నాలజీ ఇన్నోవేషన్ గ్రాంట్' మంజూరు చేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ గ్రాంట్ విడుదల కాకపోయినా, ప్రాజెక్టుల పరిశీలన అనంతరం విడతల వారీగా విడుదల చేయనున్నట్లు తెలిపారు. గ్లోబల్ హౌసింగ్ టెక్నాలజీ ఛాలెంజ్ - ఇండియా ద్వారా ప్రపంచవ్యాప్తంగా 54 నిర్మాణ సాంకేతికతలు ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఇన్నోవేటివ్ టెక్నాలజీలకు కేంద్రం పూర్తి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని, రాష్ట్రాల నుంచి సరైన ప్రతిపాదనలు వస్తే, తక్షణమే మంజూరులు ఇవ్వబడతాయని కేంద్ర మంత్రి టోకెన్ సాహు తెలిపారు.

# అనుబంధ గృహ భాగస్వామ్య ప్రాజెక్ట్స్‌కు ఏపీ నుంచి



వేమూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కొల్లూరు మండలం, పెసర్లంక గ్రామానికి చెందిన ఉప్పు వెంకటసుబ్బమ్మ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్‌ని వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసీ రూపంలో రూ.3,00,000 మంజూరు చేశారు. మంజూరైన మొత్తాన్ని ఉప్పు వెంకటసుబ్బమ్మ కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ రూపంలో ఎమ్మెల్యే ఆనందబాబు అందజేశారు.

# సౌర విద్యుత్‌ను ప్రోత్సాహిద్దాం... విద్యుత్ ఛార్జీలు తగ్గిద్దాం

● నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పిలుపు



విజయవాడ (చైతన్యరథం): సోలార్‌ను ఉపయోగించండి... విద్యుత్ ఛార్జీలు తగ్గించుకోండి అని సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గంలోని ఇళ్ల పైకప్పులపై సౌర పలకలు ఏర్పాటు చేసుకొని సౌర విద్యుత్ పొందడానికి ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భవిష్యత్తులో కరెంటు ఛార్జీలు ఉండని సోలార్ ద్వారా నియోజకవర్గంలోని 267 బూత్ లెవెల్ ఏజెంట్లకు పూర్తి వివరాలను అందించి, ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ వాడకండి ఇంటి యజమానులకు తెలియజేసి వారి ద్వారా రాయితీలు పొందే ఆయనకు రుణాలు ఇచ్చే సోలార్ పలకలను తక్షణమే ఏర్పాటు చేసుకునే విధంగా కార్యకర్తలు, అర్జీలు అధికారులు పనిచేయాలని, నియోజకవర్గంలో ప్రజలకు కరెంటు ఛార్జీలు ఎక్కువగా వస్తున్నాయి. ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో దానికి ప్రత్యామ్నాయ మార్గంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన "ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన" పదకంపై ప్రజలకు ఒక అవగాహన కల్పించాలని... గత వైసీపీ ప్రభుత్వం చెల్లించవలసిన కరెంటు బకాయిలను కూడా నేడ కూటమి ప్రభుత్వంపై పడడం వల్ల విద్యుత్ వినియోగదారులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌లో సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిని ఉత్పత్తి చేస్తూ ప్రతినెల దానిలో నుండి వినియోగదారుడు విద్యుత్ వాడుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు. 3 కిలోవాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి ఏర్పాటు చేయడానికి రూ.1.45 లక్షలు ఖర్చు అయితే గరిష్టంగా రూ.78 వేలు రాయితీగా అందిస్తుందని, అవసరమైతే బ్యాంకు రుణం కూడా పొందవచ్చు, ఇంటిపై ఏర్పాటు చేసుకునే సోలార్ వ్యవస్థ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో తొలి 300 యూనిట్లు లబ్ధిదారుడు ఉచితంగా వాడుకోవచ్చు అని అన్నారు. మిగిలిన యూనిట్లను నెట్ మీటరింగ్ ద్వారా విక్రయించుకొని వినియోగదారుడు ఆదాయం కూడా పొందొచ్చు అని, 1 కిలో వాట్ రూ.30 వేలు, 2 కిలో వాట్లకు రూ.60 వేలు, 3 కిలో వాట్లకు రూ.78 వేలు సబ్సిడీ రాయితీ అందుతుందన్నారు.

# ప్రయాణికుల రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు చేయండి : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ఈ నెల 15వ తేదీ నుండి ఆర్టీసి బస్సుల్లో మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తున్నందున ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉందని, ఈ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ వసతి ముందస్తు ఏర్పాట్లపై గన్నవరం డిపో మేనేజర్, సూపర్వైజర్లతో గురువారం సాయంత్రం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... ఆర్టీసీ బస్టాండ్లు, బస్‌స్టాప్‌ల్లో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగే అవకాశం ఉందని, ఈ మేరకు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. బస్టాండ్, బస్ స్టాప్‌ల్లో ప్రయాణికులు కూర్చునేందుకు వీలుగా తగినన్ని బెంచ్‌లు ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి కల్పించడంతోపాటు, తగిన విధంగా లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ రూట్లో తిరుగుతున్న బస్సులను ఫిట్నెస్ పరీక్షలు చేయించి, దారిలో బస్సులు ఆగిపోకుండా చూడాలన్నారు. టాయిలెట్లను ఆధునికరించాలని, బస్టాండ్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా తగుచర్యలు తీసుకోవాలన్నారు. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించేలా సిబ్బందికి తగుసూచనలు ఇవ్వాలని, ప్రయాణికులు చేయి ఎత్తిన చోట బస్సులను ఆపి ప్రయాణికులను బస్సులు ఎక్కించుకోవాలని యార్లగడ్డ సూచించారు. గన్నవరం డిపోలో మొత్తం 61 బస్సులు ఉండగా 54 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తున్నామని, ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

# నేతన్నల పెన్నిధి చంద్రన్న : మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): "మారుతున్న కాలానికి అనుగుణంగా తమ నేతపనితో ప్రజల మనసులు గెలుస్తూ, కష్టాన్ని నమ్ముకొని బతికే నేత కార్మికుల సంతోషమే ధ్యేయంగా కూటమిప్రభుత్వం పనిచేస్తోంది. నేత పనివార్ల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా టీడీపీ అనేక పథకాలు ప్రకటించింది. ఎన్టీఆర్ పేదలకు జనతా వస్త్రాల పంపిణీ చేపట్టి.. నేత కార్మికులకు చేతినిండా పని కల్పించారు. చంద్రబాబు పాలన నేతన్నలకు స్వర్ణయుగమనే చెప్పాలి. నేతన్నల పెన్నిధిగా నిలిచిన చంద్రబాబు.. వారిలోని ప్రతిభాపాటవాలను ప్రోత్సహించేదిశగా గతంలోనూ.. ఇప్పుడు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నేతన్నల జీవనోపాధి మెరుగుపరిచే దిశగా పలు సంస్కరణలు అమలు చేశారు. పనిభారంతో అనారోగ్యం పాలయ్యే నేత పనివార్లకు పింఛన్ అందిస్తున్నారు. కేవలం ఒక్క నేత కార్మికుల కోసమే చంద్రబాబు హాయాంలో 26 పథకాల వరకు అమలు చేయడం జరిగింది. వాటికి కొనసాగింపుగా 11 జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతన్నల సంక్షేమం కోసం రూ. 5కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. మగ్గాల నిర్వహణకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వినియోగానికి వెసులుబాటు కల్పించారు. చేనేత వస్త్రాలపై కేంద్రప్రభుత్వం విధించే జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని నేతకార్మికులపై ఆ భారం పడనివ్వమని ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయరంగం తర్వాత అధికమందికి ఉపాధి కల్పిస్తున్న చేనేత రంగం సమస్యల పరిష్కారానికి, కార్మికుల సంక్షేమానికి తమప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్న ముఖ్యమంత్రి ప్రకటన నిజంగా అభినందనీయం.. సదా హర్షణీయం.

**నేతన్నలు తనకు ప్రాణసమానులన్న వ్యాఖ్యలకు లోకేశ్ కట్టుబడ్డారు**

రాష్ట్ర చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు లభించడంతో పాటు, అంతర్జాతీయ స్థాయిలో పలు ప్రశంసలు దక్కాయి. అందుకు కారణం నేతన్నల నైపుణ్యం.. సరికొత్త ఆలోచనలతో కూడిన కళంకారీ పనితనం. రాష్ట్రంలో లక్షల కుటుంబాలు నేత పనిపై ఆధారపడి బతుకుతున్నాయి. మంగళగిరి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, తన ప్రాంతంలోని నేతన్నల అభ్యున్నతికి అన్నివేళలా అండగా నిలుస్తున్నారు నేతన్నలు తనకు ప్రాణసమానులన్న వ్యాఖ్యలకు కట్టుబడి అన్నివేళలా వారి సంక్షేమం... సంతోషం కోసం పనిచేస్తున్నారు. కరోనా సమయంలో ఉపాధిలేక బతుకుదెరువు కష్టమైన నేత కుటుంబాలకు నిత్యావసరాలు అందించారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# చేనేతలకు టీడీపీతోనే మేలు



## రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

చీరాల/బాపట్ల, (చైతన్యరథం): రాష్ట్రంలో చేనేతలకు పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీ వెన్నుదన్నుగా నిలుస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత,మీ మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. బాపట్ల జిల్లాలోని చీరాల నియోజకవర్గం జాండ్రపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ఆత్మీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామితో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చేనేతల అభ్యున్నతి కోసం టీడీపీ ఆవిర్భావం నుంచి కృషి చేస్తోందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబు చేనేతలు గౌరవ ప్రదమైన జీవితం సాగించాలని లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు చేనేతలకు పెద్ద దిక్కుగా, మంత్రి లోకేష్ ముద్దు బిడ్డగా వ్యవహరిస్తూ, చేనేత రంగ అభివృద్ధికి రేయింబవళ్ళు కృషి చేస్తున్నారన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతలకు మేలు కలిగేలా నాలుగు పథకాలకు సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా ఏడాదికి మార్గాలపై నేసే నేతన్నలకు రూ.15 వేలు, మర మార్గాలపై ఆధారపడిన వారికి రూ.32 వేలు ఆదా అవుతుందన్నారు. నేతన్న భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.25 వేలు అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోనున్నారన్నారు. చేనేత వస్త్రాలపై 5 శాతం రియింబర్స్ మెంట్ అందజేయనున్నామన్నారు. త్రిఫ్ట్ నిధులు మంజూరు చేశామన్నారు. ఇప్పటికే 50 ఏళ్లు నిండిన 93 వేలకు పైగా నేతన్నలకు రూ.4 వేల పెన్షన్లు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎం.మాలకొండయ్య, ఉగ్ర నరసింహారెడ్డి, సాంబశివరావు, నరేంద్ర వర్మ, కలెక్టర్ వెంకట మురళి, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అధిక సంఖ్యలో చేనేతలు పాల్గొన్నారు.



# మంత్రుల సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

## కార్యక్రమంలో పాల్గొన్న బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ఒంటిమిట్ట, (చైతన్యరథం): జడ్పీటీసీ ఉప ఎన్నిక నేపథ్యంల స్థానికంగా పలు గ్రామాల్లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి మండిపల్లి. రాంప్రసాద్ రెడ్డి పర్యటించారు. ప్రచారానికి వచ్చిన మంత్రులు ఇద్దరికీ ఆయా గ్రామాల్లో ఘనస్వాగతం ఆడపడుచులు హారతులు పట్టారు. ఇరువురు మంత్రుల సమక్షంలో ఒంటిమిట్ట మండలం, మంటపంపల్లె పంచాయతీ మారయ్యగారి పల్లె వైసీపీ నుండి 40 కు పైగా కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. గెడ్డం నాగేశ్వర్ రెడ్డి, గెడ్డంధమరుకనాథ రెడ్డి, వేణుంబాక ప్రసాద్ రెడ్డి, పాటురు రామచంద్రారెడ్డి, బొమ్మవరం క్రిష్ణారెడ్డి, కరమళ్ళ ఖాదర్ బాషా, ఆకేపాటి శ్రీధర్ రెడ్డి, వేణుంభాక రమణా రెడ్డి, అనపల్లి పెంచలయ్య, అంబవరం చంటి రెడ్డి, వేణుంబాక విజయ భాస్కర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్ తదితర నాయకులను తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి. రాంప్రసాద్ రెడ్డి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలని పార్టీలో చేరిన నేతలకు సూచించారు. కార్యక్రమంలో మంత్రులతో పాటు తెలుగుదేశం పార్టీ జోన్ 4 ఇన్చార్జ్ దీపక్ రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రాజు పాల్గొన్నారు.



# నేతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం

## - కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

పాటూరు, (చైతన్యరథం): ప్రతి ఒక్కరు వారంలో ఒకరోజైన చేనేత వస్త్రాలను ధరించి చేనేత రంగానికి చేయూత ఇవ్వాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. కోవూరు మండలం పాటూరులో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి చేనేత కార్మికులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా తయారు చేసిన నూలు పోగులతో చేసిన మాల వేసి తమ అభిమానం చాటుకున్నారు. మురళి అనే చేనేత కార్మికుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకొని ఇంటికెళ్లి పరామర్శించారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో 76 లక్షలతో మంజూరైన "పాటూరు-గుమ్మలదిబ్బ " మిని క్లస్టర్ ద్వారా పాటూరు, గుమ్మలదిబ్బ గ్రామములలో దాదాపు 200 కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతున్నదన్నారు. 2015 చేనేత కార్మికులకు 50 సంవత్సరాలకే పెన్షన్ సౌకర్యాన్ని కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టిని రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా అంగీకారం తెలపడం పట్ల ఆమె చేనేత కార్మికుల పక్షాన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియచేసారు. పి



4 కార్యక్రమంలో భాగంగా బుచ్చి మండలంలోని రామచంద్రాపురం ఎస్టీ కాలనీని దత్తతతీసుకొని విపిఆర్ ఫౌండేషన్ తరుపున అభివృద్ధి చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, పెన్నాడెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, స్థానిక టిడిపి నాయకులు ఆదాల శివారెడ్డి, గునపాటి రవీంద్ర రెడ్డి, చేనేత సంఘ నాయకులు వంశీకృష్ణ, పులి సురేష్, పెండెం వెంకట శేషయ్య, బాలకృష్ణ, సంధ్య, జగదీశ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికపై సహచర ఎమ్మెల్యేలతో చర్చిస్తున్న ఎమ్మెల్యే ఎమ్ఎస్‌రాజు



పుట్టపర్తిలో తల్లిపాల వారోత్సవాల్లో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే పల్లె సిందూర

## కంపెనీలెన్నొచ్చాయని కాదు...

# మేళాలో జాబ్ సాధనే పరమాధి కావాలి

## దోర్నాలలో టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్సన్ బాబు పిలుపు

యర్రగొండపాలెం, (చైతన్యరథం): దోర్నాల పట్టణంలోని భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాలలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 600 లకు పైగా ఉద్యోగాలతో 10 కి పైగా కంపెనీలుతో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు సహకారంతో జాబ్ మేళా నిర్వహించారు. గూడూరు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, నిరుద్యోగ సంక్షేమ కార్యక్రమాలు తపన తప్ప వేరే ధ్యాస లేదన్నారు. చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పిద్దామని ప్రపంచంలోనే పేరు పొందిన కంపెనీలు వస్తున్నాయన్నారు. ఈ రోజు పది కంపెనీలు వచ్చాయ అన్నది ముఖ్యం కాదన్నారు. నిరుద్యోగులుగా వచ్చిన అభ్యర్థులు ఉద్యోగులుగా వెళ్లాలన్నారు. అందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, కూటమి నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

నెల్లూరు, చైతన్యరథం): జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత విభాగం నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు ఆశం సురేష్, చేనేత కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తాళ్ల స్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సాధికారిక కన్వీనర్ పీఎల్ రావు పాల్గొని కేక్ కట్ చేసి



అందరికీ కేక్ తినిపించి నోరు తీపి చేశారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులకు జనతా వస్త్రాలు పంచిపెట్టి దృశ్శాలువాతో సత్కరించారు. అగ్నికుల అక్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ కంచి నాగేంద్ర, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి ఉప్పు భాస్కర్‌తో పాటు పలువురిని సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సాధికారక కన్వీనర్ పీఎల్ రావు మాట్లాడుతూ చేనేత భరోసా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సంవత్సరానికి నేతన్నలకు 25వేల రూపాయలు ప్రకటించి భరోసా కల్పించినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తారన్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తారన్నారు. జీఎస్టీ మినహాయింపు, త్రిఫ్ట్ నిధులు మంజూరు చేస్తారన్నారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ అమలు వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.125 కోట్ల భారం పడుతుందని అయినా సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం వల్ల 65 వేల చేనేత కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.




# ఒంటిమిట్ట కోసం మంత్రుల పట్టుదల

## శ్రేణులతో మంత్రులమంతనాలు , హోదాను పక్కన పెట్టి కార్యకర్తలతో కలిసిపోయి.... పని చేస్తున్న ప్రజాప్రతినిధులు

ఒంటిమిట్ట, (చైతన్యరథం): జడ్పీటీసీ ఉప ఎన్నికపై పార్టీ నేతలు, కార్యకర్తలకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. నేడు కడప జిల్లా ఒంటిమిట్టకు వచ్చిన రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట ఉప ఎన్నికపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టీడీపీ జోన్ 4 ఇన్ ఛార్జ్ దీపక్ రెడ్డిలతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చర్చించారు. ఒంటిమిట్టలో స్థానిక హరిత రెస్టారెంట్‌లో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమావేశమయ్యారు. ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోసం నాయకులంతా సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. తనకు మంత్రి హోదా ఉన్నప్పటికీ.. అందరిలో ఒక కార్యకర్తగా వచ్చానన్నారు. స్థానికంగా



పార్టీలో నాయకుల మధ్య భేదాభిప్రాయాలున్నప్పటికీ పార్టీ నిర్ణయమే శిరోధార్యం కావాలన్నారు. విభేదాలు పక్కన పెట్టి పార్టీ బలపర్చిన అభ్యర్ధిని గెలిపించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అద్దులూరి ముద్దుకృష్ణారెడ్డిని గెలిపించి సత్తా చాటాలన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ నేతలు, కార్యకర్తలు నిరాశపడాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే 4 ఏళ్లలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేసే వారికి ఖచ్చితంగా పార్టీ అవకాశం కల్పిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి - సంక్షేమ పథకాలు 99 శాతం ప్రజలకు అందుతున్నాయన్నారు. ఎక్కడైనా ఏదైనా సమస్యలుంటే, స్థానికంగా ప్రజలకు నచ్చజెప్పి, పార్టీకి ఓటు వేసే విధంగా క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. స్థానికంగా ఏదైనా సమస్యలుంటే, తమ దృష్టికి తీసుకొస్తే, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్యకర్తలకు మంత్రి హామీ ఇచ్చారు. పోలింగ్ బూత్‌ల వారీగా కష్టపడి పనిచేసి నాయకులు, కార్యకర్తల వివరాలు, పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జోన్ 4 ఇన్ ఛార్జ్ దీపక్ రెడ్డి, అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు జగన్మోహన్ రాజు, శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఖాదీ బోర్డు ఛైర్మన్ కేకే చౌదరి తదితర నాయకులు పాల్గొన్నారు.

# కూటమిది ప్రజా ప్రభుత్వం

## కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవీరెడ్డి స్పష్టీకరణ



కడప, (చైతన్యరథం): నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు ఆర్థిక సాయంగా ప్రభుత్వం అందించిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 6 చెక్కులు, మొత్తం రూ. 10,03,933 ఆరు చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డెప్పగారి మాధవి పాల్గొన్నారు. ప్రభుత్వం ఎప్పటికీ ప్రజల పక్షాన నిలుస్తుందని, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారికి సాయమందించడానికి అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు.

# అర్హులందరికీ రూ.25వేల సాయం

## చిప్ జాకార్డ్‌తో చేనేతలకు ఊతం, చేనేత దినోత్సవంలో ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్, జనసేన నేత మధుసూదన్ రెడ్డి



ధర్మవరం, (చైతన్యరథం): అర్హత ఉన్న ప్రతి చేనేత కార్మికునికి నేతన్న నేస్తం కింద త్వరలో రూ.25 వేల సాయం అందుతుందని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, జనసేన నేత మధుసూదన్ రెడ్డి, పుట్టపర్తి జిల్లా కలెక్టర్ చేతన్, ధర్మవరం ఆర్డీవో మహేష్‌లతో కలిసి శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం ఖచ్చితంగా నెరవేరుస్తుందన్నారు. చేనేత దినోత్సవం సందర్భంగా మగ్గం ఉన్న ప్రతి ఇంటికి 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఉంటుందన్నారు. అది కూడా నెల రోజులకు ఖచ్చితంగా బిల్లు వచ్చేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అన్నికంటే ముఖ్యంగా నేతన్న నేస్తం కింద రూ.25వేల సాయం అందించాలని మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారన్నారు. చేనేత దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం చేసిన ప్రకటన శుభవార్త లాంటిదన్నారు. అనర్హులకు వచ్చినా ఫర్వాలేదు కానీ.. అర్హత ఉండి కూడా పథకం రాలేదని ఏ ఒక్క చేనేత కార్మికుడు కూడా బాధపడకూడదన్నారు. మరోవైపు చేనేతలకు కష్టం కొత్తగా నేర్పించాల్సిన పని లేదన్నారు. అయితే వారి కష్టానికి తగిన విధంగా ప్రతిఫలం రావడం లేదన్నారు. చేనేత వృత్తిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సాంకేతికత అవసరమని అభిప్రాయపడ్డారు. ఇప్పుడు కొత్తగా చిప్ జాకార్డులు వస్తున్నాయని.. వీటిని కార్మికులకు అందించగలిగితే.. మరమగ్గాలకు ధీటుగా వేగంగా చీరలు తయారు చేయగలుగుతారన్నారు. వీటిపై మంత్రి సత్యకమార్ పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ఏన్డీఏ ప్రభుత్వంలో చేనేతలకు మంచి రోజులు వచ్చాయన్నారు. నేత కార్మికులకు జీఎస్టీ తగ్గిస్తామని, నేతన్నలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని అన్నారు. ఉచిత విద్యుత్, ఐదు శాతం జీఎస్టీ మినహాయింపు, త్రిఫ్ట్ నిధులు మంజూరవుతున్నాయన్నారు. జనసేన నేత మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ధర్మవరంలో చేనేతలకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. చేనేతలు బాగుంటేనే ధర్మవరం బాగుంటుందన్నారు.



# సమగ్రాభివృద్ధే సీఎం చంద్రబాబు ఎజెండా

## కర్నూలు డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వరరావు యాదవ్

కర్నూలు, (చైతన్యరథం): ఇచ్చిన మాట ప్రకారం సూపర్ 6లోని తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అంతమందికీ రూ.15 వేలు వారి తల్లిదండ్రుల ఖాతాలో వేయడం జరిగిందని కర్నూలు డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ తెలిపారు. మొత్తం 67.27 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. లబ్ధి పొందిన వారిలో బీసీలు 29.82 లక్షలు, ఎస్సీలు 11.76 లక్షలు, ఎస్టీలు 4.26 లక్షలు, మైనారిటీలు 67 వేలు, ఈబీసీలు 8.44 లక్షల మంది ఉన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు భారం తగ్గించేందుకు దీపం-2 పథకం కింద ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఇప్పటి వరకు 1.93 కోట్లకు పైగా సిలిండర్లను అందాయన్నారు. దేశానికి వెన్నెముకగా ఉన్న రైతన్న సంక్షేమం కోసం సూపర్ 6 హామీల్లోని అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు అందించే కార్యక్రమాన్ని 2న ప్రారంభించారని గుర్తు చేశారు. కేంద్ర నిధులతో కలిపి రూ.7 వేలు జమ చేశారన్నారు. గత ప్రభుత్వం రూ.7,500 ఇస్తే.. కూటమి ప్రభుత్వం రూ.14,000 ఇస్తోందన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కోసం రూపొందించిన 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు పథకాన్ని ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఆడబిడ్డ నిధిని పీ4లో భాగంగా ఆడబిడ్డలకు అండగా ఉండేలా ఈ కార్యక్రమం అమలుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, ఉపాధి / నిరుద్యోగ భృతి రూ.3 వేలు - జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొస్తూ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించేందుకు చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. గడిచిన 13 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 9 లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు జరిగాయి. పెన్షన్‌ల కార్యక్రమం దేశంలోనే అగ్రగామిగా రాష్ట్రంలో నడుస్తోంది. క్రమం తప్పకుండా ప్రతి నెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి రూ.4 వేల పింఛన్ అందిస్తున్నారన్నారు. పెన్షన్ పంపిణీలో వలంటీర్లు లేకుండా ఎలా పంచుతారని వైసీపీ విమర్శించింది, కానీ ప్రభుత్వం అందుబాటులో ఉన్న అధికారులతోనే ఒక్క రోజులోనే సమర్థవంతంగా పంపిణీ చేస్తోందన్నారు. వైసీపీ హయాంలో రూ.1,000 పెంచడానికి అయిదేళ్ల సమయం తీసుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం మొదటి నెలలోనే పెంచి 64 లక్షల మందికి అందిస్తోందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుతోపాటు ప్రజలు ఏం కోరుకుంటున్నారో వారి అవసరాలను కూడా గుర్తించి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించండి

రాప్తాడు, (చైతన్యరథం): రైతులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నూతన కమిటీ సభ్యులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని రాచానపల్లి, చియ్యేడు, ఆత్మకూరు మండల పరిధిలోని ముట్టాల సంఘాలకు సంబంధించి నూతన కమిటీని ఎంపిక చేశారు. రాచానపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడిగా పాముదాయి కలిమిశెట్టి రఘు, సభ్యులుగా చిన్నంపల్లికి చెందిన





ఎమ్.శ్రీనివాసులు, కొడిమికి చెందిన బండి నారాయణని ఎంపిక చేశారు. చియ్యేడు అధ్యక్షుడిగా చియ్యేడు బోయ లక్ష్మీనారాయణ, సభ్యులుగా ఆకుతోటపల్లికి చెందిన సాకే శ్రీరాములు, పూలకుంటకు చెందిన సుధాకర్ రెడ్డిలు ఎంపికయ్యారు. ఆత్మకూరు మండలం ముట్టాల అధ్యక్షులుగా ముట్టాల బోయ గంతి లింగన్న, సభ్యులుగా సిద్దరాంపురం కురుబ నారాయణప్ప, మదిగుబ్బ బోయ బొమ్మయ్య (ప్రకటించాల్సి ఉంది) ఎంపికయ్యారు. వీరంతా బుధవారం సాయంత్రం అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు.

## రైతుల ప్రయోజనాలపై

# మోదీ తగ్గడం కుదరని పని

రష్యా చమురును కొనుగోలు చేస్తుండన్న కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాలను రెట్టింపు చేశారు ఇప్పటి వరకు ఉన్న 25శాతం సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ పరిణామాలపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు. దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాతో వాణిజ్యం, టారిఫ్ అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. "రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఎన్నటికీ రాజీపడే ప్రసక్తి లేదు. అలా చేయడం వల్ల మేం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాకు తెలుసు. రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం వ్యక్తిగతంగా ఎంత చెల్లించేందుకైనా నేను సిద్ధమే. భారత్ సిద్ధమే" అని మోదీ వ్యాఖ్యానించారు.



భారత్‌పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా దాన్ని 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. అంతకుముందు ప్రకటించిన పాత 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇక, కొత్తగా విధించిన అదనపు 25 శాతం సుంకాలను ఈ నెల 27 నుంచి అమలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఈ టారిఫ్‌లతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది. ముఖ్యంగా రొయ్యలు, జంతు సంబంధ ఉత్పత్తులపై అదనపు భారం పడింది. మన దేశం నుంచి ఎగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తుల పై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో అగ్రరాజ్యం ఆగ్రహించినట్లు తెలుస్తోంది. మరోవైపు, రష్యా నుంచి న్యూఢిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌పై సుంకాలను రెట్టింపు చేసింది.

# ముల్లును ముల్లుతోనే తీయాలి

### అమెరికాకు ప్రతిసుంకాలతోనే గుణపాఠం - కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50శాతం సుంకాలు విధించడాన్ని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తీవ్రంగా తప్పుబట్టారు. అమెరికా దిగుమతులపై కూడా భారత ప్రభుత్వం అలాంటి చర్యలే తీసుకోవాలన్నారు. గురువారం పార్లమెంటు వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు. అమెరికా విధించిన సుంకాలు మనపై కచ్చితంగా ప్రభావం చూపిస్తాయన్నారు. దాదాపు 90 బిలియన్ డాలర్ల మేర ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. సుంకం ఎక్కువగా ఉన్నప్పుడు భారత్ వస్తువులు ఎందుకు కొనాలి అని కొనుగోలుదారులు కూడా ఆలోచిస్తారన్నారు. రష్యా నుంచి భారత్ కంటే చైనా ఎక్కువ చమురు కొనుగోలు చేస్తోందని.. కానీ, ఆ దేశానికి ట్రంప్ సుంకాల నుంచి 90 రోజుల ఉపశమనం కల్పించారన్నారు. మనకు మాత్రం మూడు వారాలే



కల్పించడం సమంజసం కాదన్నారు. కేంద్రం కూడా యూఎస్ దిగుమతులపై 50శాతం సుంకం విధించాలని కోరారు. మరే దేశం కూడా మనపై ఇలా బెదిరింపులకు దిగకూడదన్నారు. ఇప్పటికే భారత్పై 25శాతం సుంకాలు విధించిన ట్రంప్ దాన్ని 50శాతానికి పెంచారు. అంతకుముందు ప్రకటించిన పాత 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. కొత్తగా విధించిన 25శాతం టారిఫ్‌లు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై ఇది వెంటనే ప్రభావం చూపనుంది. ట్రంప్ విధించిన సుంకాలపై ప్రధాని మోదీ మాట్లాడుతూ.. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం వ్యక్తిగతంగా ఎంత చెల్లించేందుకైనా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# ఆగని ప్రళయఘోష



### సహాయక చర్యలకు సవాళ్లు - తల్లడిల్లుతున్న ఈశాన్యభారతం

భారీ వర్షాలు, విరిగిపడుతున్న కొండచరియలు ఉత్తరాఖండ్లో సహాయక చర్యలకు సవాల్ గా మారాయి. ధరాలీకి వెళ్లే రోడ్లన్నీ మూసుకుపోయాయి. డజన్ల మంది పర్యాటకులు పలుచోట్ల చిక్కుకుపోయారు. ఇళ్లు, హోటళ్లు, రోడ్లు కొట్టుకుపోవడంతోపాటు హర్సిల్ సైనిక స్థావరానికి చెందిన 11 మంది సైనిక సిబ్బంది సహా పలువురి ఆచూకీ తెలియడం లేదు. బుధవారం ధరాలీలో రెండు మృతదేహాలను వెలికితీయగలిగారు. మంగళవారం ఉదయం ఉత్తర కాశీ నుంచి గంగోత్రికి బయల్దేరిన 28 మంది కేరళ పర్యాటకుల బృందం ఆచూకీ తెలియకపోడం తీవ్ర కలవరానికి కారణమైనా బుధవారం సాయంత్రం వారి ఆచూకీ తెలిసింది. బస్సుతో పాటు మార్గంలో చిక్కుకుపోయి, ప్రాణాలతో సురక్షితంగానే వారు ఉన్నారని తెలిశాక యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. 3 బృందాలను ధరాలీకి పంపామని, రోడ్లు మొత్తం ధ్వంసం కావడంతో వారు అక్కడికి చేరుకోలేకపోయారని ఎన్డీఆర్ఎఫ్ తెలిపింది. మంగళవారం 27 మిల్లీమీటర్ల వర్షపాతమే నమోదైందని, మేఘ విస్ఫోటానికి, మెరుపు వరదలకు దారితీసేంత తీవ్రత దీనికి లేదని నిపుణులు చెబుతున్నారు.

**హిమాచల్ లోనూ..**

హిమాచల్ ప్రదేశ్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కిన్నార్ కైలాశ్ యాత్ర నిలిచిపోయింది. భారీ వరదలకు వంతెనలు కొట్టుకుపోవడంతో వరదల్లో చిక్కుకున్న 413 మంది యాత్రికులను అధికారులు సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.

# మమత ప్రభుత్వంలో క్షీణించిన శాంతిభద్రతలు

### ప్రతిపక్షనేతపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

పశ్చిమ బెంగాల్‌లో ప్రతిపక్ష నేత, భాజపా కీలక నేత సువేందు అధికారి కాన్వాయ్‌పై ఇటీవల జరిగిన దాడి ఘటనపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూచ్ బెహార్లో ఆయన కాన్వాయ్పై టీఎంసీ గూండాలు దాడికి పాల్పడ్డారని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ దాడి పోలీసుల సమక్షంలోనే జరగడం ఇంకా ఆందోళనకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ ఘటన మమతా బెనర్జీ ప్రభుత్వంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయనడానికి నిదర్శనమన్నారు. ఇది కేవలం ఒక ప్రజాప్రతినిధిపై జరిగిన దాడి కాదు.. ప్రజాస్వామ్యంపైనే జరిగిన దాడిగా అభివర్ణించారు. తాను సువేందు అధికారితో మాట్లాడి ఆయన పరిస్థితి గురించి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. బెంగాల్‌లో ఒక ప్రతిపక్ష నేతకే రక్షణ లేకపోతే.. ఇంకా సామాన్య ప్రజల దుస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చన్నారు. ఇలాంటి చట్ట వ్యతిరేక, రాజకీయ హింసాత్మక ఘటనలకు మమతా బెనర్జీ జవాబుదారీగా ఉండాలన్నారు. మరోవైపు, ఇటీవల భాజపా ఎమ్మెల్యేలపై దాడికి నిరసనగా మంగళవారం సువేందు అధికారి జిల్లా ఎస్పీకి మెమోరాండం ఇచ్చేందుకు వెళ్తుండగా అనుమానిత తృణమూల్ కాంగ్రెస్ నేతలు ఆయన కాన్వాయ్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆయన వాహనం ధ్వంసమయింది. ఈ ఘటనలో మంత్రి ఉదయన్ గుహాతో పాటు మొత్తం 41 మంది వ్యక్తులపై భాజపా ఫిర్యాదు చేసింది. ఇప్పటి వరకు పోలీసులు కూచ్ బెహార్లో పలుచోట్ల ఏడుగురిని అరెస్టు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు.

# రూ.23వేల కోట్ల హవాలా సొమ్ము స్వాధీనం

### బాధితులకు పంచేసినట్లు సొలిసిటర్ జనరల్ కోర్టుకు వెల్లడి

### ఆర్థిక నేరాలకు శిక్షలు మాత్రం అంతంతమాత్రం




మనీలాండరింగ్ నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తులో భాగంగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇప్పటివరకు రూ.23వేల కోట్ల హవాలా సొమ్మును స్వాధీనం చేసుకుంది. ఆ మొత్తాన్ని ఆర్థిక నేరాల బాధితులకు చెల్లించినట్లు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా గురువారం సుప్రీంకోర్టుకు తెలిపారు. దివాలా తీసిన భూషణ్ పవర్ అండ్ స్టీల్ లిమిటెడ్ (బీపీఎస్ఎల్) ఆస్తుల విక్రయానికి అనుమతినిస్తూ ఈ ఏడాది మేలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీన్ని సమీక్షించాలని అభ్యర్థనలు రావడంతో రివ్యూ పిటిషన్లపై విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా గురువారం విచారణ జరుగుతుండగా ఓ న్యాయవాది మాట్లాడుతూ బీపీఎస్ఎల్పై ఈడీ కేసు గురించి ప్రస్తావించారు. దీనికి సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ 'ఇక్కడ కూడా ఈడీ ఉందా? అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దీనికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ.. "ఇక్కడో వాస్తవం చెప్పాలి. ఈ విషయాన్ని ఇంతవరకూ మేం ఏ కోర్టులోనూ చెప్పలేదు. ఇప్పటివరకు ఈడీ మనీలాండరింగ్ కేసుల దర్యాప్తులో భాగంగా రూ.23వేల కోట్లను స్వాధీనం చేసుకుంది. ఆ మొత్తం దేశ ఖజానాలో ఉండదు. దాన్ని బాధితులకు ఈడీ చెల్లించింది" అని వివరించారు.అయితే, ఈ కేసుల్లో శిక్షల రేటు ఎలా ఉందని సీజేఐ అడగ్గా.. శిక్షలు పడిన సందర్భాలు తక్కువే అని ఎస్జీ కోర్టుకు తెలిపారు. "దోషులుగా తేలకపోయినా.. విచారణ పేరుతో సంవత్సరాల పాటు మీరు వారికి శిక్ష వేస్తున్నారు కదా" అని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.

# సీబీఎస్ఈ మరింత బలోపేతం

### వినూత్న కార్యక్రమాలతో సిలబస్ రూపకల్పన - సీబీఎస్ఈ చైర్మన్ రాహుల్ సింగ్ వివరణ

మారుతున్న కాలానికనుగుణంగా విద్యార్థులకు మరిన్ని మెరుగైన వసతులు అందించే ఉద్దేశ్యంతో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ రెండు వినూత్న కార్యక్రమాలను ప్రారంభించింది. 2025-26 విద్యా సంవత్సరానికి కెరీర్ గైడెన్స్ డాష్బోర్డ్, కౌన్సెలింగ్ హబ్ అండ్ స్పోక్ స్కూల్ మోడల్ అనే ఈ రెండు కార్యక్రమాలను ప్రారంభించినట్లు అధికారులు గురువారం వెల్లడించారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కోసం సంస్థాగత విధానాలను బలోపేతం చేయడం, వారి మానసిక, సామాజిక శ్రేయస్సే వీటి ప్రధాన లక్ష్యమని పేర్కొంది. ఈ సందర్భంగా సీబీఎస్ఈ ఛైర్మన్ రాహుల్ సింగ్ మాట్లాడుతూ.. వీటిని పాఠశాలలు, విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా రూపొందించినట్లు చెప్పారు. తమకు వచ్చే సూచనల ఆధారంగా వీటిని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఓరియంటేషన్ కమ్ ఇంటరాక్షన్ సెషన్లో నిపుణుల బృందాలు కెరీర్ గైడెన్స్ డాష్బోర్డు గురించి వివరించాయి. ఇందులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల లీడర్లకు అందుబాటులో ఉండే ముఖ్యమైన అంశాలు, ఫీచర్లు, వసతుల గురించి తెలిపారు. సీబీఎస్ఈ కౌన్సెలింగ్ హబ్ అండ్ స్పోక్ మోడల్ అమలు విధానం, పాఠశాల స్థాయి బాధ్యతలు, పర్యవేక్షణ యంత్రాంగాల గురించి ఒక ప్రత్యేకమైన సెషన్ నిర్వహించారు. ఈ కొత్త కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ కెరీర్ ఎంపికలో సరైన నిర్ణయాలు తీసుకోవడం, మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు దోహదపడతాయని

# గాజా ఆక్రమణే లక్ష్యం

## వరుస వ్యూహాలతో అడుగులేస్తున్న ఇజ్రాయెల్



హమాస్ అంతమే లక్ష్యంగా యుద్ధం ప్రారంభించిన ఇజ్రాయెల్.. ఇప్పుడు గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలన్న కోరికతో ముందుకెళ్తోందా? ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చర్యలు ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. సుదీర్ఘ యుద్ధంతో గాజా పరిస్థితులు ఆందోళనకరంగా మారాయి. ప్రజలు ఆకలితో అలమటిస్తుంటే.. ఆహార పంపిణీ కేంద్రాలనూ లక్ష్యం చేసుకుని ఇజ్రాయెల్ మాత్రం దాడులు, కాల్పులు కొనసాగిస్తోంది. ఈ తరహా ఘటనల్లో ఇప్పటివరకు వెయ్యిమందికిపైగా సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ది టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ నివేదిక ప్రకారం.. దశలవారీగా గాజాను స్వాధీనం చేసుకునేందుకు ఇజ్రాయెల్ పావులు కదుపుతోంది. మరో ఐదు నెలల్లో ఆ ప్రాంతాన్ని హస్తగతం చేసుకునేలా అడుగులేస్తోంది. ఈ క్రమంలోనే గురువారం ఆ దేశ సెక్యూరిటీ కేబినెట్ కీలక సమావేశం నిర్వహించి.. గాజాపై చేపట్టాల్సిన కొత్త కార్యాచరణను చర్చించనుంది. మరోవైపు గాజాలోని ఉత్తర, ఖాన్ యూనిస్‌లోని దక్షిణ ప్రాంత ప్రజలకు ఇజ్రాయెల్ మిలటరీ బుధవారం కీలక హెచ్చరికలు జారీ చేసింది. వారంలోగా నెతన్యాహు ప్రభుత్వం గాజాను స్వాధీనం చేసుకోబోతోందని, సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లిపోవాలని వాటి సారాంశం. మరోవైపు గ్రౌండ్ ఆపరేషన్లను కూడా విస్తరించబోతున్నట్టు మిలటరీ అధికార ప్రతినిధి వెల్లడించారు.

**ఇజ్రాయెల్ వ్యూహమేమిటి?**

హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తున్నా.. పూర్తిస్థాయిలో విజయం సాధించలేకపోతోంది. దీంతో గాజా సిటీ మొత్తాన్ని అధీనంలోకి తీసుకొని.. సహాయ పంపిణీ కేంద్రాలను పెద్దఎత్తున పెంచాలని భావిస్తోంది. దీంతో సాధారణ పౌరులంతా సహాయం కోసం ఒకచోటుకి చేరిన తర్వాత.. మిగతా భూభాగంలో బాంబుల వర్షం కురిపించాలని భావిస్తోంది. వ్యూహం అమల్లో భాగంగా తొలివిడతగా.. దాదాపు 10 లక్షలమందికి గాజాను ఖాళీ చేయాలని హెచ్చరికలు పంపనున్నారు. దీంతో గాజా స్ట్రిప్‌లోని సగభాగం ఖాళీ అయినట్లవుతుంది. వీరందరికీ సెంట్రల్ గాజాలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయనున్నారు. రెండో విడతగా.. సాధారణ ప్రజలు ఖాళీ చేసిన ప్రాంతాల్లో మిలటరీ ఆపరేషన్ చేపట్టనున్నారు. తద్వారా మూల మూలల్లో దాక్కున్న హమాస్ ఉగ్రవాదులను మట్టుబెట్టాలన్నది ఇజ్రాయెల్ ప్లాన్. దాదాపు 50మంది ఇజ్రాయెల్ పౌరులు ప్రస్తుతం హమాస్ అదుపులో ఉన్నారు. వాళ్లంతా గాజా ఉత్తర ప్రాంతంలోనే ఉన్నట్టు ఐడీఎఫ్ అనుమానిస్తోంది. ఒకవేళ అక్కడ సైనిక చర్య చేపడితే.. తమ దేశ పౌరుల ప్రాణాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఇప్పటికే ప్రభుత్వానికి తెలియజెప్పింది. దీనిపై నెతన్యాహు తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా సైన్యం చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

**మరో ప్లాన్ ఇదే..!**

సైనిక చర్య చేపడితే హమాస్ చేతిలో బందీలుగా ఉన్న తమ పౌరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఇజ్రాయెల్ భావిస్తే.. మరో వ్యూహాన్ని తెరమీదకి తెచ్చే అవకాశాలున్నాయి. అమెరికా మధ్యవర్తిత్వంలో హమాస్‌తో చర్చలు జరిపి, అవి విజయవంతమైతే ఇజ్రాయెల్ సైనిక కార్యకలాపాలను నిలిపివేసే అవకాశం ఉంది. అయితే, అందుకు నెతన్యాహు అంగీకరించకపోవచ్చు. లేదంటే గాజాను చుట్టుముట్టి, ఆ ప్రాంతాలకు సహాయాన్ని నిలిపివేసే అవకాశాన్ని కూడా ఇజ్రాయెల్ పరిశీలిస్తోంది. అయితే, ఇది చాలా ఎక్కువ సమయం తీసుకుంటుంది. అందువల్ల కార్యరూపం దాల్చే అవకాశాలు తక్కువ.

**నెతన్యాహు- ఐడీఎఫ్‌కు విభేదాలు!**

మరోవైపు ప్రభుత్వానికి, ఐడీఎఫ్‌కు పొరపొచ్చాలు వచ్చినట్టు తెలుస్తోంది. ఐడీఎఫ్‌ను ఉద్దేశిస్తూ ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి కట్జ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను బాధ్యతతో సక్రమంగా అమలు చేయడమే సైన్యం విధి అని, ప్రభుత్వ నిర్ణయాలకు సైన్యం కట్టుబడి ఉండాలని తెగేసి చెప్పారు ఈ నేపథ్యంలో అంతర్గత సమస్యలను పరిష్కరించుకుంటూ, హమాస్‌ను అంతం చేసేందుకు ఇజ్రాయెల్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందోనన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# వంతపాడలేదనే అక్కసు!

## ట్రంప్ నోబెల్ లక్ష్యానికి స్పందిచని భారత్ - భారత్ -పాక్ ఘర్షణల్లో ట్రంప్ ప్రకటనకు నో



భారత్ మిత్ర దేశం అంటూనే 50శాతం టారిఫ్‌లు విధించడం కేవలం ఆర్థిక విధానపరమైన నిర్ణయం కాకపోవచ్చు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యక్తిగత అక్కసు.. ఇతర స్వార్థపర కారణాలూ ఉండొచ్చన్న విశ్లేషణలూ వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ట్రంప్ 'టార్గెట్ నోబెల్ లక్ష్యానికి భారత్ జీ హుజూర్' అనకపోవడం వీటిల్లో ప్రధానమైంది. గతంలో ట్రంప్ ప్రకటనలు పరిశీలిస్తే ఈ విషయం చాలా స్పష్టంగా తెలుస్తుంది. ప్రస్తుతం భారత్-అమెరికా సంబంధాలు ఎన్నడూ లేనివిధంగా అత్యల్పస్థాయిలో ఉన్నాయని వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే విల్సన్ సెంటర్ దక్షిణాసియా విశ్లేషకుడు మైఖెల్ కూగ్లెమన్ అభివర్ణించారు. ఆయన ఆధిపత్యాన్ని అంగీకరించని ముఖ్యంగా న్యూఢిల్లీ స్వతంత్రవైఖరికి కోపం తెప్పించి ఉండొచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూరు విరామం తనవల్లే ప్రకటించారని భారత్ అంగీకరించకపోవడం దీనికి ప్రధాన కారణంగా పేర్కొన్నారు. భారత్, అమెరికా సంబంధాలు తీవ్ర ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. భారత్ తరచూ ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ ప్రకటనలను తిరస్కరించిన విషయం తెలిసిందే. ప్రధాని మోదీ కూడా పార్లమెంట్ సాక్షిగా ఇందులో మూడో దేశ నాయకుడి ప్రమేయం లేదని తేల్చిచెప్పారు.

**పాక్‌పై పెరిగిన ఆసక్తి..**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కుటుంబం పాక్ సాయంతో క్రిప్టో వ్యాపారంలోకి దిగడంతో ఇస్లామాబాద్‌తో సన్నిహితంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల ఆ దేశంలో చమురు అన్వేషణకు అమెరికా సంస్థలను ప్రోత్సహిస్తానని.. భవిష్యత్తులో భారత్ కూడా పాక్‌నుంచి చమురు కొనే పరిస్థితి వస్తుందేమో అని కవ్వింపు ప్రకటనలు చేయడం దీనిలోని భాగమే. భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని ట్రంప్ ఆపారని.. ఆయనకు నోబెల్ బహుమతి ఇవ్వాలని ఇప్పటికే పాక్ ప్రకటించి ఆయన మనసు దోచుకొంది. వాస్తవానికి పాక్‌లో గతంలో ఇటలీకి చెందిన ఈఎన్ఐ, కువైట్ పోరెన్ పెట్రోలియం ఎక్స్‌ప్లొరేషన్ కో, షెల్, టోటల్ ఎనర్జీస్ సంస్థలు చమురు అన్వేషణను చేపట్టి విఫలమై తట్టాబుట్టా సర్దుకొని వెళ్లిపోయాయి. అమెరికాకు చెందిన ఎక్సాన్ మొబిల్ కెక్రా-1లో డ్రిల్లింగ్ చేసి అక్కడ ఏమీ దొరక్క పనులను వదిలేసినట్లు డాన్ న్యూస్ పేర్కొంది. తాజాగా రెండు నెలల వ్యవధిలో పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మరోసారి అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈసారి ఆ దేశ సెంట్రల్ కమాండ్ (సెంట్కామ్) కమాండర్ మైఖెల్ కురిల్లా రిటైర్మెంట్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కమాండరే కొన్నాళ్ల క్రితం ఉగ్రవాదంపై పోరులో పాక్ అద్భుతమైన భాగస్వామి అని కితాబు ఇచ్చారు.

# ఐర్లాండ్‌లో దారుణం

## భారత సంతతి చిన్నారిపై జాత్యహంకార దాడి

ఐర్లాండ్‌లో భారత సంతతికి చెందిన ఆరేళ్ల చిన్నారి జాత్యహంకార దాడికి గురైంది. చిన్నారి ముఖంతోపాటు ఆమె వ్యక్తిగత అవయవాలపైనా దుండగులు కొట్టారు. ప్రస్తుతం ఈ ఘటన తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. భారత సంతతికి చెందిన బాధిత బాలిక కుటుంబం గత ఎనిమిదేళ్లుగా ఐర్లాండ్‌లో నివసిస్తున్నారు. ఇటీవల వీరికి ఐరిష్ పౌరసత్వం లభించింది. నర్సుగా పనిచేస్తున్న చిన్నారి తల్లి అక్కడి మీడియాతో జరిగిన ఘటన గురించి వెల్లడించారు. ఈనెల 4న తన కుమార్తె మరికొంతమందితో కలిసి ఇంటిబయట ఆడుకుంటుండగా ఇది జరిగిందన్నారు. 12-14 మధ్య వయసున్న కొంతమంది అబ్బాయిలు ఆమెపై దాడి చేశారని వెల్లడించారు. "భారత్‌కు తిరిగి వెళ్లిపో" అంటూ జాత్యహంకార దూషణలు చేశారని వివరించారు. ముఖంపై కొట్టడంతోపాటు ఆమె వ్యక్తిగత అవయవాలపైనా దాడికి పాల్పడ్డారు. వెంటనే ఇంట్లోకి పరిగెత్తుకొని వచ్చిన ఆమె ఏడుస్తూ ఉండిపోయిందన్నారు. ఈ ఘటనతో తను చాలా భయపడిపోయిందన్నారు. తన 10నెలల కుమారుడికి ఇంట్లో ఆహారం తినిపిస్తుండగా ఇదంతా జరిగిందన్నారు. తమకు ఇక్కడ సురక్షితంగా అనిపించడం లేదని ఆమె వాపోయారు. ఈ ఘటన తమను తీవ్రంగా కలచి వేసిందని, కుమార్తెపై దాడి జరగకుండా ఆపలేకపోయానని తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై ఫిర్యాదు చేశానని, అయితే వారికి శిక్ష విధించడంకంటే కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరినట్టు ఆమె తెలిపారు.

# ఆగిన లోహవిహంగాలు!

## - యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌లో సాంకేతిక లోపం
## - ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికుల పడిగాపులు

సాంకేతిక లోపంతో అమెరికాలో యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో వేలాది ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లోనే పడిగాపులు కాశారు. సాంకేతిక సమస్య కారణంగానే విమాన సర్వీసులు నిలిచిపోయాయని అధికారులు పేర్కొన్నారు. సమస్య పరిష్కరించేలోగా మరిన్ని సర్వీసులు ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. షికాగో, డెన్వర్, న్యూయార్క్, హ్యూస్టన్, శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఎయిర్‌పోర్టులలో విమాన కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ సమస్య పరిష్కరించామని, సాధారణ కార్యకలాపాల పునరుద్ధరణకు తమ బృందం కృషి చేస్తుందని యునైటెడ్ ఎయిర్‌లైన్స్ పతినిధి ఆ తర్వాత ఓ వార్తా సంస్థకు తెలిపారు. అయితే, ఇది సైబర్ దాడి కాదని ఎయిర్‌లైన్స్ ధ్రువీకరించింది. సమస్యకు గల కచ్చితమైన కారణాన్ని మాత్రం వెల్లడించలేదు. దీని కారణంగా 827 విమానాలు ఆలస్యంగా నడిచాయి. మరో 23 విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలువురు సామాజిక మాధ్యమాల వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. గత నెలలో అలస్కా ఎయిర్‌లైన్స్ ఇలాంటి సాంకేతిక సమస్యనే ఎదుర్కొంది. కొన్ని గంటలసేపు ఆ సంస్థ విమానాలు నిలిచిపోయాయి.

# షార్ట్‌కట్‌లో గ్రీన్‌కార్డులు!

**సీనియర్లు 20వేల డాలర్లు చెల్లిస్తే దరఖాస్తు పరిశీలన**
**డిగ్నిటీ ఆఫ్ యాక్ట్ 2025 బిల్లు అందుకోసమే..**




అమెరికాలో శాశ్వత నివాసం కోసం జారీ చేసే గ్రీన్ కార్డులను పొందడం కోసం భారత్ సహా చైనా, మెక్సికో, ఫిలిప్పీన్స్ దేశస్థులు ఏళ్లతరబడి నిరీక్షించాల్సి వస్తుంది. దానికి చెక్ పెట్టేలా ఓ షార్ట్‌కట్ మార్గాన్ని అమెరికా ప్రభుత్వం ప్రతిపాదించింది. గ్రీన్‌కార్డు కోసం 10 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారు 20 వేల డాలర్లు (రూ.17.5 లక్షలు) చెల్లిస్తే త్వరగా వారి దరఖాస్తును పరిశీలించే అవకాశాన్ని ఆ ప్రతిపాదిత బిల్లులో పేర్కొంది. డిగ్నిటీ యాక్ట్ ఆఫ్ 2025 పేరిట ఆ బిల్లును తీసుకువచ్చారు. "దశాబ్దాలుగా నలుగుతోన్న సమస్యకు పరిష్కారం చూపేందుకు ఈ బిల్లును ప్రవేశపెట్టాం" అని చట్టసభ సభ్యురాలు మారియా ఎల్విరా సలజార్ పేర్కొన్నారు.

ఇమిగ్రేషన్ చట్టాల ప్రకారం అమెరికా ఏటా.. 2,26,000 ఫ్యామిలీ ప్రిఫరెన్స్, 1,40,000 ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డులను జారీ చేసేందుకు వీలుంటుంది. ఈ 20వేల డాలర్ల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీ ద్వారా గ్రీన్‌కార్డ్ బ్యాక్‌లను క్లియర్ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉపాధి కోసం అగ్రరాజ్యానికి వెళ్లి అక్కడే శాశ్వతంగా స్థిరపడాలనుకునే వలసదారులకు అమెరికా పర్మినెంట్ రెసిడెంట్ కార్డ్ (గ్రీన్ కార్డు)లను ఇస్తుంటుంది. అయితే, ఒక్కో దేశానికి నిర్దిష్ట సంఖ్య (కోటా)లో మాత్రమే వీటిని జారీ చేస్తుంటారు. మొత్తం దరఖాస్తుల్లో ఒక్కో దేశానికి కేవలం 7శాతం మాత్రమే కేటాయించాలన్నది ప్రస్తుత విధానం. అయితే ఈ బిల్లులో దానిని 15 శాతానికి పెంచారు. అలాగే అమెరికాకు వర్క్ పర్మిట్‌పై వచ్చిన దంపతుల పిల్లలు (డ్రీమర్ల)కు శాశ్వత నివాస హోదా పొందడానికి ఈ ప్రతిపాదిత బిల్లు వీలు కల్పిస్తుంది.

కాగా.. భారత్, చైనా, మెక్సికో, ఫిలిప్పీన్స్‌వంటి దేశాలనుంచి గ్రీన్ కార్డుల కోసం విపరీతమైన పోటీ ఉంటుంది. ఏటా లక్షల మంది వీటి కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. దేశాలవారీ కోటా కారణంగానే.. వారు శాశ్వత నివాస పత్రాల కోసం ఏళ్లతరబడి ఎదురుచూడాల్సి వస్తుంది. ఒకపక్క కార్డుల జారీపై కోటాను స్థిరంగా ఉంచగా.. డిమాండ్ మాత్రం ఏటేటా పెరుగుతూ వస్తోంది. ఇటీవల యూఎస్ సీఐఎస్ ప్రచురించిన డేటాషీట్ ప్రకారం.. అమెరికాలో ఇమిగ్రేషన్ బ్యాక్‌లాగ్‌లో 1.13 కోట్ల దరఖాస్తులున్నాయి. ఈస్థాయిలో పెండింగ్‌లో ఉండటం ఓ రికార్డ్. రానురాను ఆ సంఖ్య పెరుగుతూనే ఉంది. గతేడాది 3.3 మిలియన్ల దరఖాస్తులను ప్రాసెస్ చేయగా.. ఈసారి 2.7 మిలియన్లకే పరిమితమైంది.

## డబ్ల్యూటీసీ సైకిల్‌లో..

# టీమిండియా తరువాతి టెస్ట్ సిరీస్ వెస్టిండీస్‌తో

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ 2025– 2027) నాలుగో సీజన్ నడుస్తోంది. ఈ సైకిల్‌లో తొలి టెస్ట్ సిరీస్‌ను ముగించిన భారత్.. ఇంకా ఐదు టెస్ట్ సిరీస్‌లను ఆడనుంది. తరువాతి టెస్ట్ సిరీస్‌ను స్వదేశంలో వెస్టిండీస్‌తో భారత్ ఆడనుంది. ఈ సైకిల్‌లో తొలి టెస్టు సిరీస్‌ను భారత్ సమం చేసుకుంది. ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో 2–2తో నిలిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోన్న టీమ్‌ఇండియా.. ఈ సీజన్ ఫైనల్‌కు చేరుకోవాలంటే టాప్ –2లో నిలవాల్సిందే. తొలి రెండు ఎడిషన్లలో ఫైనల్‌కు చేరినా.. విజేతగా నిలవలేదు. ఇక మూడో సీజన్‌లో తుది పోరుకు అర్హత సాధించలేదు. ఇప్పుడు గంభీర్– గిల్ నాయకత్వంలో భారత్ ఆ దిశగా సాగుతోంది.

**విండీస్‌తో స్వదేశంలో రెండు టెస్టులు..**

ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ ముగిసిన తర్వాత మన ఆటగాళ్లకు దాదాపు నెల రోజులపాటు విశ్రాంతి దొరికింది. సెప్టెంబర్‌లో ఆసియా కప్ వరకూ ఎలాంటి మ్యాచులు లేవు. తొలుత బంగ్లాదేశ్‌తో వన్డే, టీ20 సిరీస్‌లు నిర్వహించాలని అనుకున్నా.. ఈ దేశంలో పరిస్థితులు బాగా లేకపోవడంతో అవి వాయిదా పడ్డాయి. అయితే, డబ్ల్యూటీసీలో భారత షెడ్యూల్ ప్రకారం.. అక్టోబర్‌లో వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ ఆడనుంది. అక్టోబర్ 2 నుంచి స్వదేశంలోనే ఈ సిరీస్ ప్రారంభం కానుంది. అహ్మదాబాద్ వేదికగా తొలి టెస్టు అక్టోబర్ 2 నుంచి 6 వరకు, ఢిల్లీలో అక్టోబర్ 10 నుంచి 14 వరకు రెండో టెస్టు జరగనుంది. చివరిసారిగా ఇరు జట్లూ 2023 జులైలో విండీస్ వేదికగా తలపడ్డాయి.

**దక్షిణాఫ్రికాతో మళ్లీ ఇక్కడే..**

విండీస్‌తో టెస్టు సిరీస్ అనంతరం భారత్.. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. కానీ, అక్కడ వన్డే, టీ20 సిరీస్‌లు మాత్రమే ఆడనుంది. అక్టోబర్ 19 నుంచి నవంబర్ 8 వరకు ఈ పర్యటన జరుగుతుంది. ఆ తర్వాత మళ్లీ స్వదేశంలోనే దక్షిణాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్‌లో తలపడనుంది. నవంబర్ 14 నుంచి 18 వరకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో, నవంబర్ 22 నుంచి 26 వరకు అసోంలోని గువాహటిలో మ్యాచులు జరుగుతాయి. ఆ తర్వాత వన్డే, టీ20 సిరీసుల్లోనూ తలపడతాయి. డిసెంబర్ 19 వరకు దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు భారత్‌లో పర్యటిస్తుంది.

**వచ్చే ఏడాదే రెండో విదేశీ పర్యటన..**

డబ్ల్యూటీసీలో భారత్ ఇప్పటికే సుదీర్ఘమైన టెస్టు సిరీస్‌ను విదేశీ గడ్డపై పూర్తి చేసుకుంది. మళ్లీ వచ్చే ఏడాదిలోనే మరోసారి విదేశాల్లో ఆడనుంది. శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్‌లో ఆడుతుంది. 2026 జులైలో ఈ సిరీస్ జరుగుతుంది. ఇప్పటికైతే తేదీలు ఇంకా ఖరారు కాలేదు. చివరిసారిగా ఈ రెండు జట్లూ 2022, మార్చిలో రోహిత్ శర్మ నాయకత్వంలో టెస్టుల్లో తలపడ్డాయి.

**న్యూజిలాండ్‌తో రెండు టెస్టులు**

గత సీజన్‌లో భారత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ మూడు టెస్టుల సిరీస్‌తో టీమిండియాను వైట్‌వాష్ చేసింది. దీంతో టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. వచ్చే ఏడాది న్యూజిలాండ్ పర్యటనకు భారత్ వెళ్లనుంది. గత సంవత్సరం ఎదురైన విమర్శలకు చెక్ పెట్టాలంటే 2026 నవంబర్‌లో జరగబోయే టెస్టు సిరీస్‌లో కివీసు ఓడించాలి. న్యూజిలాండ్‌ను వారి గడ్డపై టీమ్ ఇండియా ఓడిస్తే అద్భుతమే అవుతుంది.

**చివరిగా ఆస్ట్రేలియాతో..**

డబ్ల్యూటీసీ 2025 – 27 సీజన్లో టీమ్ ఇండియా ఫైనల్‌కు చేరుకోవాలంటే ఈ ఎడిషన్లో ఆడే చివరి టెస్టు సిరీస్‌లో గెలవాల్సిందే. అత్యంత ప్రమాదకర జట్టు ఆస్ట్రేలియాతో తలపడాల్సి ఉంది. అయితే అది స్వదేశంలోనే జరగనుండటం భారత్‌కు ఊరటనిచ్చే అంశం. ఆస్ట్రేలియాతో టీమ్ ఇండియా ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. 2023లో భారత్‌లో జరిగిన బోర్డర్– గవాస్కర్ ట్రోఫీని టీమిండియా కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే.

# కోహ్లీ మంచి ఎంటర్‌టైనర్: ధోనీ



విరాట్ కోహ్లీలో మంచి క్రికెటరే కాకుండా అద్భుతమైన కళాకారుడు కూడా ఉన్నాడని టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అన్నాడు. ఇటీవల చెన్నైలో జరిగిన ఇక కార్యక్రమంలో ధోనీ మాట్లాడుతూ విరాట్లో మంచి కళాకారుడు ఉన్నాడని ప్రశంసించాడు. "విరాట్ మంచి సింగర్. అలాగే మంచి డాన్సర్. మిమిక్రీ చేయగల సమర్థుడు. చాలా సరదాగా ఉంటాడు. అందుకే కోహ్లీని మంచి ఎంటర్‌టైనర్‌గా చెబుతాననిధోనీ వ్యాఖ్యానించాడు. ధోనీ సారథ్యంలోనే కోహ్లీ భారత జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చెన్నై సూపర్ కింగ్స్ జట్టుతో తన అనుబంధంపై స్పందించాడు. ఆడినా.. ఆడకపోయినా సీఎస్కేతో అనుబంధం మాత్రం కొనసాగుతూనే ఉంటుందన్నాడు. ధోనీ లేకపోతే సీఎస్కే లేదన్న ఫ్యాన్స్ కామెంట్ల పైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నేను ఎప్పుడూ చెప్పే మాట ఒక్కటే. వచ్చే సీజన్‌లో ఆడటంపై నిర్ణయం తీసుకోవడానికి చాలా సమయం ఉంది. మళ్లీ ఎల్లో జెర్సీతోనే వస్తారా? అని మీరు అడిగితే మాత్రం.. ఎల్లవేళలా దానితోనే ఉంటానని చెబుతా. నేను ఆడతానా? లేదా? అనేది వేరే విషయం. నేను, సీఎస్కే కలిసే ఉంటాం. అది వచ్చే 15 లేదా 20 సంవత్సరాలైనా సరే" అని ధోనీ వెల్లడించాడు.

# ముంబయి జట్టుతోనే యశస్వి



భారత యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ మనసు మార్చుకున్నాడు. ముంబయి జట్టుకే ఆడాలని నిర్ణయించుకున్నాడు. తన ప్రొఫెషనల్ కెరీర్ ప్రారంభమైన ముంబయి క్రికెట్ జట్టును వీడదామని భావించిన యశస్వి కొంతకాలం క్రితం 'గోవా'కు మారిపోతున్నట్లు ప్రకటించాడు. ముంబయి క్రికెట్ అసోసియేషన్ నుంచి ఎన్వోసీని కూడా పొందాడు. మళ్లీ ఏమైందో తెలియదు.. కొద్ది రోజులకే ముంబయిని వీడటం లేదంటూ యూటర్న్ తీసుకున్నాడు. అయితే దీని వెనక రోహిత్ శర్మ ఉన్నట్లు తెలుస్తోంది. కెరీర్ కీలక స్థితిలో ఉన్నప్పుడు మారడం వల్ల ఇబ్బందులు పడే అవకాశం ఉందని యశస్విని రోహిత్ ఒప్పించినట్లు ఎంసీఏ అధ్యక్షుడు అజింక్య నాయక్ వెల్లడించారు. ఇదే విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. ముంబయి జట్టు తరపునే కొనసాగమని యశస్వికి రోహిత్ సూచించాడు. అంతర్జాతీయ క్రికెట్లో ఈ స్థాయికి చేరుకోవడానికి ముంబయే కారణం. ఇలాంటి జట్టు తరపున ఆడే ఆటం ఎంతో గౌరవంతో కూడుకున్న అంశమని యశస్విని ఒప్పించాడు. రంజీల్లో 42 సార్లు విజేతగా నిలిచిన టీమ్ ముంబయి. యశస్వి స్టార్ క్రికెటర్‌గా ఎదగడానికి ఓ వేదికగా ఈ జట్టు సాయపడిందనే విషయాన్ని మరువకూడదని రోహిత్ వివరించాడు. అతడితోపాటు ఇతర పెద్దలతో యశస్వి మాట్లాడాక మాకు ఓ ఈ మెయిల్ పంపించాడు. తన ఎన్వోసీని వెనక్కి తీసుకుంటానని యశస్వి కోరాడు. ఆ విజ్ఞప్తిని మేం ఆమోదించామని అజింక్య తెలిపారు.

**11 ఏళ్ల వయసులో..**

ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన యశస్వి జైస్వాల్ 11 ఏళ్ల వయసులో ముంబయికి మారిపోయాడు. 2020 అండర్–19 వరల్డ్ కప్‌లో అదరగొట్టాడు. భారత్ రన్నరప్ గా నిలిచినా.. యశస్వి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచాడు. దేశవాళీలో ముంబయి తరపున విజయ్ హజారే ట్రోఫీలో డబుల్ సెంచరీ చేసిన తరువాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. తరువాతి కాలంలో టీమ్ ఇండియాకు ఎంపికైన తర్వాత సంచలన ప్రదర్శనతో ఆకట్టుకుంటోన్న సంగతి తెలిసిందే. రెండేళ్ల కిందట రోహిత్ శర్మ సారథ్యంలోనే యశస్వి జాతీయ జట్టుకు ఎంపిక కావడం గమనార్హం.

## రాహుల్ అద్భుతమైన ఆటగాడు



టీమిండియా టెస్టు ఓపెనర్ కేఎల్ రాహుల్‌పై ఇంగ్లాండ్ మాజీ ఆల్‌రౌండర్ మొయిన్ అలీ ప్రశంసలు కురిపించాడు. ప్రపంచంలో అత్యుత్తమ ఆటగాళ్లలో రాహుల్ ఒకరని కితాబిచ్చాడు. ఇటీవల ఇంగ్లాండ్‌తో ముగిసిన ఐదు టెస్టుల సిరీస్‌లో రాహుల్ అదరగొట్టాడు. రెండు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీల సాయంతో 532 పరుగులు చేశాడు. లీడ్స్, లార్డ్స్ టెస్టుల్లో అతను సెంచరీలు చేశాడు. కానీ, ఆ రెండు మ్యాచ్‌ల్లో భారత్ ఓటమిపాలైంది.

"కేఎల్ రాహుల్ బాగా ఆడుతున్నాడు. ముఖ్యంగా ఓపెనర్ అదరగొడుతున్నాడు. అయితే అతడికి రావాల్సినంత పేరు రావటం లేదు. అతను గత పర్యటనలో కూడా అద్భుతంగా ఆడాడు. ఈ సిరీస్‌లో కూడా మంచి ప్రదర్శన చేశాడు. నిజానికి శుభ్‌మన్ గిల్ అత్యధిక పరుగులు చేశాడు. కానీ, టీమ్ ఇండియాలో కేఎల్ రాహుల్ పాత్ర కీలకమైనది. అతను చాలా మంచి ఆటగాడు. రాహుల్ ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడని తాను బలంగా నమ్ముతానని మొయిన్ అలీ పేర్కొన్నాడు.

## ఆనాటి రోజులు గుర్తొచ్చాయి



ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 2–2తో సమం చేసుకోవటంపై టీమ్ ఇండియాతోపాటు కోచింగ్ బృందంపై మాజీ ప్రధాన కోచ్ గ్యారీ క్రిస్టెన్ ప్రశంసల వర్షం కురిపించాడు. భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌ను సమం చేయడం చాలా సంతోషంగా ఉంది. టీమ్ ఇండియాకు ఇదొక గొప్ప సిరీస్. గంభీర్ కోచింగ్ బాగుంది. అతడి గురించి నాకు బాగా తెలుసు. ఈ యువ జట్టుతో అతడు సాధించిన ఘనత అద్భుతం. వారికి మద్దతుగా నిలుస్తూ మంచి ఫలితాలు రాబట్టాడని గ్యారీ అన్నాడు. ఈ సిరీస్ చూస్తుంటే భారత జట్టుకు నేను కోచ్‌గా పనిచేసినప్పటి రోజులు మళ్లీ గుర్తుకొచ్చాయి. అప్పుడు లోయర్ ఆర్డర్‌లో ఇషాంత్ శర్మతో నెట్స్‌లో చాలా సమయం బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయించా. అది ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో చాలా ప్రభావం చూపించింది. వీవీఎస్ లక్ష్మణ్‌తో కలిసి జట్టును గెలిపించేందుకు ఉపయోగపడింది. ఇషాంత్ 48 బంతులు ఎదుర్కొని నిలిచాడు. కోచ్‌గా నాకు చాలా సంతోషమేసింది. అసలు ఇషాంత్ అలా ఆడతాడని అతడు కూడా ఊహించలేదు. ఇప్పుడు లోయర్ ఆర్డర్‌తో ఆకాష్‌దీప్ కూడా హాఫ్ సెంచరీ సాధించాడు. ఇతర బ్యాటర్ల నుంచి కూడా అద్భుత పోరాటం చూశామని గ్యారీ గుర్తుచేసుకున్నాడు. ఇంగ్లాండ్‌తో తొలి టెస్టు మినహా.. మిగతా మ్యాచ్‌ల్లో లోయర్ ఆర్డర్ బలంగా పోరాడటం గమనార్హం.

2010లో ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో భారత్ లక్ష్యం 216 పరుగులు. కానీ, ఆసీస్ బౌలర్ల దాటికి 124/8గా నిలిచింది. అలాంటి సమయంలో లక్ష్మణ్‌తో కలిసి ఇషాంత్ 81 పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. ఇషాంత్ 31 పరుగులు చేశాడు. విజయానికి మరో 11 పరుగులే అవసరమైన క్రమంలో.. ఇషాంత్ పెవిలియన్‌కు చేరాడు. అయితే, ప్రజ్ఞాన్ ఓజా (5)తో కలిసి లక్ష్మణ్ (73) అజేయంగా జట్టును గెలిపించాడు. చివరికి ఒక్క వికెట్‌తో టీమ్ ఇండియా విజయం సాధించింది. గ్యారీ క్రిస్టెన్ మూడేళ్లపాటు భారత క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరించాడు. ధోనీ నాయకత్వంలో టీమ్ ఇండియా వన్డే ప్రపంచకప్‌ను నెగ్గింది కూడా క్రిస్టెన్ కోచింగ్ సమయంలోనే కావడం విశేషం.

చైతన్య రథం
సినిమా
శుక్రవారం 8 ఆగస్టు 2025




# అఖండ-2.. హిందీకూడా బాలయ్యే

నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన పాన్ ఇండియా ప్రాజెక్టు సీక్వెలే “అఖండ 2”. దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో హ్యాట్రిక్ తర్వాత వస్తున్న నాలుగో సినిమా ఇది. ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్‌కి మరో కిక్కిచ్చే న్యూస్ వినిపిస్తుంది. దీని ప్రకారం బాలయ్య తెలుగు వెర్షన్ సహా హిందీ డబ్బింగ్ కూడా ఆయనే చెప్పుకుంటున్నట్టు తెలుస్తుంది. ఆల్రెడీ తెలుగు డబ్బింగ్ దాదాపు కంప్లీట్ చేయగా.. తర్వాత హిందీ డబ్బింగ్ స్టార్ట్ చేస్తున్నట్టు తెలుస్తుంది. లాస్ట్ టైం భగవంత్ కేసరి సినిమాకి బాలయ్య హిందీ డబ్బింగ్ చెప్తే దానికి నార్త్ ఆడియెన్స్‌లో కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు అఖండ 2కి అంతకు మించిన డోస్ అండ్ రెస్పాన్స్ ఉంటాయని చెప్పడంలో సందేహం లేదు. ఇవి పక్కన పెడితే అభిమానులు మేకర్స్ నుంచి రిలీజ్ డేట్ క్లారిటీ కోసం ఎదురు చూస్తున్నారు.



# ఉండిపోవే నాతోనే..

బెల్లకొండ సాయిశ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటిస్తున్న చిత్రం ‘కిష్కింధపురి’. కౌశిక్ పెగళ్లపాటి దర్శకుడు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీలోని ‘ఉండిపోవే నాతోనే’ అంటూ సాగే లిరికల్ వీడియోను చిత్ర బృందం విడుదల చేసింది. చైతన్ భరద్వాజ్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు పూర్ణచారి సాహిత్యం అందించారు. జావేద్ అలీ ఆలపించారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ మూవీని నిర్మిస్తున్నారు.

## ‘లిటిల్ హార్ట్స్’నుంచి
# లిరికల్ సాంగ్

యువ నటీనటులు మౌలి, శివానీ నాగారం కీలక పాత్రల్లో దర్శకుడు సాయిమార్తాండ్ తెరకెక్కిస్తోన్న చిత్రం ‘లిటిల్ హార్ట్స్’. ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ నిర్మిస్తోంది. సెప్టెంబరు 12న మూవీ థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ‘రాజాగాడికి..’ అంటూ సాగే లిరికల్ వీడియోను పంచుకుంది. సింజిత్ ఎర్రమిల్లి స్వరాలు సమకూర్చిన ఈ పాటకు కిట్టు విస్సా ప్రగడ సాహిత్యం అందించారు. సంజిత్ హెగ్డే ఆలపించారు.



**బ్లో అప్**

**దిగంగన**



## మహిళాభిమాని కాళ్లకు
# రణవీర్ నమస్కారం

బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్.. ఓ మహిళాభిమాని కాళ్లకు నమస్కరించి ప్రవర్తనకు ప్రశంసలందుకుంటున్నాడు. బుధవారం ముంబయిలోని డబ్బింగ్ స్టూడియోనుంచి బయటకు వచ్చే క్రమంలో.. తనకోసం ఎదురుచూస్తున్న అభిమానిని గమనించారు. ఆమె తనకన్నా వయసులో పెద్దావిడ కావడంతో.. వెంటనే ఆమె పాదాలకు నమస్కరించారు రణ్‌వీర్. కాసేపు ఆమెతో ముచ్చటించి అభిమానికి వీడ్కోలు పలికారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. రణ్‌వీర్ సింగ్ మంచితనానికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ప్రశంసలతో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఈ వీడియోలో రణవీర్ పొడవాటి జుట్టు, గుబురు గడ్డంతో కనిపించారు. రణ్‌వీర్ సింగ్ ప్రస్తుతం థ్రిల్లర్, యాక్షన్ ప్రాజెక్టు ‘ధురంధర్’తో బిజీగా ఉన్నారు. పాకిస్థాన్‌లో భారత్ కోసం పనిచేసే అండర్ కవర్ ఏజెంట్ పాత్ర పోషించనున్నట్టు సమాచారం.



ఈ చిత్రానికి సంబంధించి ఫస్ట్ లుక్ టీజర్ గత నెలలోనే విడుదలైంది. ఇందులో రణ్‌వీర్ లుక్స్ అదిరిపోయాయి. పొడవైన జుట్టు, చేతిలో గన్‌తో కనిపించారు. టీజర్‌ను బట్టి మూవీలో భారీ యాక్షన్ సన్నివేశాలున్నట్టు తెలుస్తోంది. తమిళ నటి.. సారా అర్జున్ హీరోయిన్. ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న ‘ధురంధర్’ డిసెంబర్ 5న థియేటర్లలో విడుదలవుతుందని చిత్రబృందం ప్రకటించింది.

# అకీరా కోసమైతే కాదు..

పవన్ కల్యాణ్ కుమారుడు అకీరాను ఇండస్ట్రీకి పరిచయం చేయాలని అందరికీ ఉంటుందన్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ప్రస్తుతం ఆయన నిర్మిస్తున్న ‘ది రాజాసాబ్ శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ‘హరిహర వీరమల్లు’కు సాయం చేయడంపై మాట్లాడారు. అకీరా సినిమా కోసమే సాయం చేయలేదని.. తనకు చేయాలని అనిపించింది కాబట్టి చేసినట్టు తెలిపారు. “అకీరాను ఇండస్ట్రీకి పరిచయం చేయాలని నిర్మాతలందరికీ ఉంటుంది. నాకు కూడా అవకాశం వస్తే కచ్చితంగా తనతో సినిమా చేస్తాను. అయినా.. అకీరా ఎవరితో సినిమా చేయాలనేది సమయం తీసుకొని అతడే నిర్ణయించుకుంటాడు. ఈ విషయంలో ఎన్నో వార్తలు వస్తున్నాయి. దానికోసమే నేను ‘హరిహర వీరమల్లు’కు సాయం చేయలేదు. నిర్మాత ఏఎం రత్నంకు అప్పుడు నా అవసరం ఉందనిపించి చేశానంతే. ఆ సమయంలో పవన్ నన్ను చూశారు. ‘వీరమల్లు’ ప్రీ రిలీజ్ వేడుకలో అందుకే థాంక్స్ చెప్పారు. అంతేకానీ, అకీరా సినిమా కోసమే పవన్ చిత్రానికి సాయం చేశాననేది అవాస్తవం” అని స్పష్టతనిచ్చారు. తనకైతే పవన్, చిరంజీవి, అకీరా అందరి సినిమాలను నిర్మించాలని ఉందన్నారు. ఇక ‘ది రాజాసాబ్ గురించి మాట్లాడుతూ.. సెప్టెంబర్‌లో ఈ సినిమా నుంచి ఎక్కువ అప్డేట్స్ వస్తాయన్నారు. అక్టోబర్‌కు సినిమా పూర్తవుతుందని, ప్రస్తుతం పాటల చిత్రీకరిస్తున్నామన్నారు. సినిమా రిలీజ్‌పై ఫైనల్ డెసిషన్ త్వరలోనే చెప్తామన్నారు.



# తమన్నాకు సారీ చెప్పిన హీరో!?

సినిమాలు, వెబ్ సిరీస్‌లతో అలరిస్తోంది నటి తమన్నా తాజాగా కెరీర్ తొలినాళ్లను గుర్తుచేసుకున్నారు. “నేను చిన్న వయసులో ఇండస్ట్రీకి వచ్చాను కాబట్టి నాకేం తెలియదని అనుకునేవారు. నా విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూశారు. ఇలా చాలాసార్లు జరిగింది. అవమానించడానికి ప్రయత్నించారు. పరిశ్రమకు వచ్చిన కొద్దికాలంలోనే ఓ పెద్ద సౌత్ స్టార్ సరసన నటించే అవకాశం వచ్చింది. ఆయనతో కొన్ని సన్నివేశాల్లో నటించేటప్పుడు అసౌకర్యంగా అనిపించింది. దర్శక నిర్మాతలకు నాకు ఇబ్బందిగా ఉందని, చేయలేనని చెప్పా. అప్పుడు ఆ అగ్రహీరో ‘హీరోయిన్ను మార్చండి’ అని నాపై కేకలు వేశాడు. ఎవరైనా మనల్ని అవమానించారని బాధపడుతూ మనం కూడా తిరిగి వాళ్లతో అలా ప్రవర్తించకూడదని మౌనంగా ఉన్నాను. ఆయన మాత్రం ఆరోజు సెట్లోనే అందరి ముందు పెద్దగా కేకలు వేశాడు. మరుసటిరోజు తనంతటతానే నా వద్దకువచ్చి క్షమాపణలు చెప్పాడు. తనకు కోపం వచ్చిందని అందుకే అరిచినట్టు తెలిపాడు. నాతో అలా ప్రవర్తించి ఉండకూడదని పశ్చాత్తాపపడ్డాడు” అని తమన్నా తెలిపారు. అయితే, ఆ బిగ్ సౌత్ స్టార్ పేరు మాత్రం ఆమె చెప్పలేదు.

